neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 19 శుక్రవారం జూన్ 2026 సంపుటి : 17 సంచిక :278 పేజీలు 10 వెల : 5/-

## విద్యాప్రమాణాలు పెంపొందించుకోవాలి

### జిల్లా విద్యాధికారి ప్రశాంత్ రెడ్డి సూచన

కరీంనగర్,జూన్18నీలగిరి వార్త:

విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంపొందించుకోవాలని జిల్లా విద్యాధికారి ప్రశాంత్ రెడ్డి అన్నారు. చిట్స్ పంపిణీ, ల్యాబ్, మొదలు రికార్డులను పరిశీలించారు. అనంతరం పదవ తరగరిదూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయప్రద, ఉపాధ్యాయులు మంజుల, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## పేదల జోలికి వెళ్లకుండా..

# కబ్జాదారుల భరతం పడుతోంది



- ప్రభుత్వ భూముల కబ్జా నిరోధానికే హైడ్రా
- హైదరాబాద్ కాలుష్యం నివారించేందుకే వనమహోత్సవం
- ఎవరు అడ్డుపడ్డా మూసీ ప్రక్షాళన కొనసాగుతుంది
- మూసీ మురికి కన్నా కల్వకుంట్ల విషం ప్రమాదం
- గుర్రంగూడ ఎకో పార్క్‌లో వనమహోత్సవం
- మొక్కను నాటి ప్రసంగించిన సిఎం రేవంత్ రెడ్డి

రంగారెడ్డి,జూన్18 నీలగిరి వార్త

ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కబ్జాలతో ప్రజలకు సమస్యలు రాకూడదనే హైడ్రా తీసుకువచ్చామని ప్రస్తావించారు. హైడ్రాను ఒక భూతంలా కొందరు చూపెడుతు న్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని..

...మిగతా 2 లో...



## రాయదుర్గం భూముల వేలంపై

# హైకోర్టు స్టే...

- అందులో 5 ఎకరాలు తమవేనంటూ ఎస్‌బిఐ పిటిషన్
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు నోటీసులు

హైదరాబాద్,జూన్18 నీలగిరి వార్త:

హైదరాబాద్ రాయదుర్గం భూముల వేలంపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. మూడు వారాల పాటు స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మూడు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని ఈ సందర్భంగా ప్రతివాదులను న్యాయస్థానం ఆదేశించింది. రాయదుర్గంలోని సర్వే నంబర్ 83/1లోని భూమికి ఇటీవల వేలం నిర్వహించారు. ఈ స్థలాన్ని ఎకరాకు రూ.237కోట్ల చొప్పున గౌరా వెంచర్స్ కొనుగోలు చేసింది. అయితే, ఆ భూమిలో 5 ఎకరాలు తమదేనంటూ హైకోర్టును ఎస్బీఐ బ్యాంక్ ఆశ్రయించింది. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేసింది. సర్వే నెంబర్ 83/1లోని 5 ఎకరాల భూమి తిరిగి ఇప్పించాలని విజ్ఞప్తి చేసింది. దీనిపై గురువారం విచారణ చేపట్టిన ధర్మాసనం.. రాయదుర్గం భూముల వేలంపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఎస్‌బీఐ, టీజీఐఐసీ, గౌర వెంచర్స్‌కు నోటీసులు జారీ చేసింది. రాయదుర్గంలోని పన్మక్తలో టీజీఐఐసీ జరిపిన భూముల వేలంపై ఇటీవల ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. ...మిగతా 2 లో...



## ఆర్టీసీ ఉద్యోగులకు

# శుభవార్త

- 11శాతం ఫిట్‌మెంట్ అమలుకు నిర్ణయం
- జూలై 1 నుంచే అమలు చేస్తామన్న మంత్రి పొన్నం

హైదరాబాద్,జూన్18 నీలగిరి వార్త

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు.

...మిగతా 2 లో...



## యూరియా యాప్

# తొలగించాల్సిందే

- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వేముల ప్రశాంత్ రెడ్డి


నిజామాబాద్,జూన్18 నీలగిరి వార్త

యూరియా యాప్‌ను తక్షణం తొలగించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా వేల్పూర్ ఎక్స్ రోడ్డు వద్ద బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆందోళనకు దిగారు. రైతులు, గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్రమానికి హాజరయ్యారు. మాజీ మంత్రి నేతృత్వంలో జాతీయ రహదారిపై నేతలంతా కలిసి బైఠాయించారు. ...మిగతా 2 లో...

## వానాకాలం సాగుకు రైతులకు

# అండగా ప్రభుత్వం

- 30న రైతు భరోసా నిధులు విడుదల
- మధిర వేదికగా సిఎం రేవంత్ చేతుల మీదుగా అందచేత
- ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం
- ధన్యం కొనుగోళ్లలో కేంద్రం తీరుపై ఆగ్రహం
- కేబినేట్ భేటీలో పలు అంశాలపై చర్చ
- వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్




హైదరాబాద్,జూన్18 నీలగిరి వార్త

ఈనెల 30వ తేదీన రైతు భరోసా నిధులు విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. ఈ సమావేశంలో ఈ మేరకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వరుసగా తొమ్మిది రోజుల పాటు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం ఈ నిధులను జమ చేయనుంది. ...మిగతా 2 లో...



## నీట్ ఎగ్జామ్ విద్యార్థులకు ఉచిత ప్రయాణం

- రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,జూన్18 నీలగిరి వార్త

నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## నీట్ రీ-ఎగ్జామ్ విద్యార్థులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

- జూన్ 21న టీజీఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం
- నీట్ పరీక్షలో అవకతవకల ఆరోపణల నేపథ్యంలో మళ్లీ పరీక్ష నిర్వహిస్తున్న ఎన్టీఏ

## ఈ-కేబినెట్ విధానానికి తెలంగాణ ప్రభుత్వం

# గ్రీన్ సిగ్నల్...

- ప్రస్తుతం ఉత్తరాఖండ్ లో అమలులో ఉన్న ఈ-కేబినెట్ విధానం
- ఈ విధానం కోసం రూ. 2 కోట్ల వ్యయంతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్న వైనం
- ట్యాబ్‌లు, కంప్యూటర్ల ద్వారా ఎజెండాలు, ఫైల్స్ పరిశీలించే వెసులుబాటు

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. క్యాబినెట్ సమావేశాలను డిజిటల్ విధానంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రతిపాదనకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విధానం అమలు కోసం రూ.2 కోట్ల వ్యయంతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం ఉత్తరాఖండ్ రాష్ట్రంలో అమలులో ఉన్న క్యాబినెట్ డిజిటల్ విధానాన్ని తెలంగాణ అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసి అమలు చేయనున్నారు.

**ప్రధాన అంశాలు:**

నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ సర్వీసెస్ ఇన్‌కార్పొరేటెడ్‌(త్రులు ట్యాబ్‌లు, కంప్యూటర్ల ద్వారా ఎజెండాలు, ఫైల్స్ పరిశీలించవచ్చు.క్యాబినెట్ నోట్స్, ప్రతిపాదనలు, నిర్ణయాలు పూర్తిగా డిజిటల్ రూపంలో ఉంటాయి.

# ఉద్యోగులకు గుడ్‌న్యూస్..

## నెలాఖరులోగా ఏటీఎం, యూపీఐతో పీఎఫ్ విత్‌డ్రా?

- ఎన్‌పీసీఐతో కలిసి వ్యవస్థ అభివృద్ధి
- ఇప్పటికే టెస్టింగ్ పూర్తయినట్లు సమాచారం
- త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం
- అమల్లోకి వస్తే 75 శాతం వరకు నిధులు నేరుగా బ్యాంకు ఖాతాలోకి
- అత్యవసర పరిస్థితుల్లో తక్షణ ఆర్థిక సాయం

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) తన డిజిటల్ సేవలను మరింత విస్తరించే దిశగా కీలక అడుగు వేస్తోంది. ఈపీఎఫ్‌వో 3.0 కింద పీఎఫ్ ఖాతాదారులు యూపీఐ యాప్‌లు, పీఎఫ్‌కు అనుసంధానమైన ఏటీఎంల ద్వారా నేరుగా తమ నిధులను ఉపసంహరించుకునే సౌకర్యాన్ని ఈవిధానంలో పీఎఫ్ ఖాతాలో ఉన్న మొత్తంలో 75 శాతం వరకు నిధులను వెంటనే బ్యాంకు ఖాతాలోకి బదిలీ చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం పీఎఫ్ డబ్బులు తీసుకోవాలంటే క్లెయిమ్ దాఖలు చేసి, ఆమోదం కోసం కొంతకాలం వేచి చూడాల్సి వస్తోంది. కొత్త వ్యవస్థ అమల్లోకి వస్తే ఈ ప్రక్రియ మరింత సులభం, వేగవంతం కానుంది.

# తెలుగు ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలిచిన పవన్ కళ్యాణ్ ఆత్మీయ పలకరింపు

కొవ్వూరు నీలగిరి ప్రతినిధి

రాజమండ్రి - రాజకీయాల్లో నాయకులు ప్రాంతీయ పరంగా విమర్శలు చేసుకుంటున్నా, క్షేత్రస్థాయిలో తెలుగు ప్రజల మధ్య ఉన్న అనుబంధం మాత్రం చెక్కుచెదరలేదని మరోసారి నిరూపితమైంది. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వరంగల్ జిల్లా హనుమకొండకు చెందిన నిరంజన్ అనే అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడిని స్వయంగా కలిసి, అతని చిరకాల కోరికను తీర్చడం ఇప్పుడు రెండు రాష్ట్రాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. మానవత్వానికి నిలువుటద్దం హనుమకొండకు చెందిన బాలుడు నిరంజన్ అరుదైన వ్యాధితో పోరాడుతున్నాడు. తన అభిమాన నటుడు, ప్రస్తుత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఒక్కసారి కలవాలనేది ఆ బాలుడి చిరకాల కోరిక. ఈ విషయాన్ని తెలుసుకున్న పవన్ కళ్యాణ్, ఏమాత్రం ఆలస్యం చేయకుండా నేరుగా బాలుడి నివాసానికి వెళ్లి అతన్ని పలకరించారు. ఎంతో ఆప్యాయతతో బాలుడిని పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ ఘటనకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అయ్యాయి. కోనసీమలో ఆత్మీయత వెల్లివిరిసిందిఈ సంఘటన ప్రభావం కేవలం వరంగల్ కే పరిమితం కాలేదు. అటు కోనసీమ జిల్లా, పప్పులవారిపాలెం గ్రామంలోని ప్రజలు సైతం పవన్ కళ్యాణ్ మానవత్వాన్ని అభినందిస్తూ భారీ బ్యానర్లను ఏర్పాటు చేశారు. అయితే, అత్యంత భావోద్వేగపూరితమైన దృశ్యం మరొకటి చోటుచేసుకుంది. ఆ బ్యానర్లను చూసిన ఒక వృద్ధుడు, దానికి భక్తిగా దండం పెడుతున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. ప్రస్తుత రాజకీయ వాతావరణంలో తెలంగాణ, ఆంధ్ర నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రాంతీయ భావనలను రెచ్చగొడుతున్నారనే అభిప్రాయం ఉంది. అయితే, పవన్ కళ్యాణ్ తెలంగాణ పర్యటనలో ప్రజల నుంచి లభించిన స్పందన, ఆపై చోటుచేసుకున్న ఈ





పరిణామాలు.. రెండు రాష్ట్రాల ప్రజల మధ్య ఉన్న బలమైన బంధాన్ని చాటిచెప్పాయి. “మా మధ్య ప్రాంతీయ గీతలు లేవు.. మేము తెలుగువారమంతా ఒకటే” అనే సందేశం సోషల్ మీడియాలో బలంగా వినిపిస్తోంది. రాజకీయాలకు అతీతంగా మానవత్వం ముందు అందరూ సమానమేనని, తెలుగు ప్రజల మధ్య ఐక్యతను ఈ సంఘటన మరింతగా బలోపేతం చేసిందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

## కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా.. టీడీపీ ఇంచార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి

మంత్రాలయం,జూన్ 18 నీలతిరువార్త

మంత్రాలయం మండలంకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయి ఇచ్చిన హామీలు అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడు ది అని మంత్రాలయం టిడిపి ఇంచార్జి ఎన్.రాఘవేందర్ రెడ్డి అన్నారు మాధవరం లో నిర్వహించిన రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా కూటమి ఎర్టీల నాయకులు, కార్యకర్తలు తో పెద్ద ఎత్తున విజయోత్సవ సభ కు ముఖ్య అతిథులుగా టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ హాజరయ్యారు.రాష్ట్రంలో విధ్వంసకర విధానాలకు తెరదించి,సంపద సృష్టి-సంక్షేమం అనే రెండు కళ్లతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందని టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు.వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి నాలుగు సార్లు గెలిచి అసెంబ్లీలో ఏ ఒక్క రోజైన మంత్రాలయం నియోజకవర్గ ప్రజలు సమస్యలు గురించి సాగు నీరు కానీ,త్రాగు నీరు కానీ అభివృద్ధి గురించి ఏ ఒక్క రోజైన అసెంబ్లీలో గళం విప్పి మాట్లాడార అని మండిపడ్డారు. టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఘనతలను ప్రజలకు వివరించారు. బడుగు బలహీన వర్గాల రాఘవేంద్ర రెడ్డి మంత్రాలయం నియోజకవర్గన్ని అభివృద్ధి బాటలోకి తీసుకెళ్తున్నారనీ అన్నారు.రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమనీ ఆ. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# కరీంనగర్ అభివృద్ధి పనులను పరిశీలించిన మేయర్ కొలగాని శ్రీనివాస్





కరీంనగర్ జూన్ 18 నీలగిరి వార్త

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. 6వ డివిజన్ బొమ్మకల్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను తనిఖీ చేసి, పరిశుభ్రత పనులను మరింత సమర్థవం తంగా నిర్వహించాలని అధికారు లకు సూచించారు. అనంతరం 17వ, 18వ డివిజన్లలో మంచినీటి బావుల తవ్వకం పనులను ప్రారంభించారు. అలాగే ఆధునీకరించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ప్రజలకు అంకితం చేశారు. డ్రైనేజీలలో సిల్ట్ తొలగింపు పనులను కూడా పరిశీలించి, నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో కార్పొరే టర్లు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్ర తినిధు లు, శానిటేషన్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ మండలంలో అనుమానాస్పద మృతులు

### దంపతుల మరణంతో స్థానికంగా విషాద ఛాయలు

నీలగిరి వార్త

ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ మండలం కోసార గ్రామపంచాయతీ పరిధిలోని భవానీ నగర్‌కు చెందిన బానోతు రాజు, ఆయన భార్య సునీత అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదం నింపింది.స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పరిశీలించిన అనంతరం, పోస్టుమార్టం నిమిత్తం ఆసిఫాబాద్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.మృతికి గల అసలు కారణాలను తెలుసుకునేందుకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ సభ్యులు, స్థానికుల వద్ద నుండి సమాచారం సేకరిస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత మరణానికి గల కారణాలు తేలే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.ఈ ఘటనతో భవానీ నగర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.



# ఘనంగా వెలుపమ్మ విగ్రహ ప్రతిష్ట.





జయశంకర్ భూపాలపల్లి.జూన్ 18 నీలగిరి వార్త

వెలుపమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి మండలం ఆకినపల్లి గ్రామం లో గురువారం నిర్వహించిన వేలుపమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో రామ్ నర్సింహా రెడ్డి, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. భక్తి, సంప్రదాయం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

## యూరియా బుకింగ్ యాప్ ను ప్రారంభించిన కలెక్టర్ ఎమ్మెల్సీ

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త

నాగర్‌కర్నూల్ జిల్లాలో యూరియా బుకింగ్ యాప్‌కు శ్రీకారం రైతులు మొబైల్ ద్వారా నేరుగా యూరియా బుక్ చేసుకునే అవకాశం 20 మండలాల్లో నేటి నుంచే యాప్ సేవల ప్రారంభం యూరియా పంపిణీలో పారదర్శకత, సులభతర సేవలే లక్ష్యం ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి చేతుల మీదుగా యాప్ అధికారిక ప్రారంభం రైతులకు యాప్ వినియోగంపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచన ప్రారంభ దశలో సాంకేతిక సమస్యలు వచ్చినా సమర్థంగా పరిష్కరించాలని ఆదేశం వ్యవసాయ సీజన్‌కు ముందుగానే యూరియా నిల్వలు సిద్ధం చేసిన ప్రభుత్వం జిల్లాలో యూరియా కొరత లేకుండా నిరంతర పర్యవేక్షణకు ఆదేశాలు అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం ఉన్నా రైతులకు కొరత రాకుండా చర్యలు నాగర్‌కర్నూల్ జిల్లాలో 32 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో యాప్ ద్వారా బుక్ చేసుకున్న రైతులకు ప్రాధాన్యతతో పంపిణీ డీలర్ల వద్ద పడిగాపులు తగ్గించేలా డిజిటల్ బుకింగ్ విధానం యాప్ ఆధారిత పంపిణీతో అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌కు అడ్డుకట్ట యూరియా పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతం చేసే దిశగా చర్యలు రైతులు యాప్‌ను సద్వినియోగం చేసుకొని ముందస్తుగా యూరియా బుక్ చేసుకోవాలని అధికారులు సూచన సమావేశంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి పాల్గొన్నారు హాకా, ఆగ్రోస్, సహకార సంఘాలు, డీలర్లతో యూరియా పంపిణీపై సమీక్ష సమావేశం నిర్వహణ జరిగింది.



# కొత్తపల్లి మండలంలో టాస్క్‌ఫోర్స్ పోలీసుల మెరుపు దాడి

**2 అక్రమ ఇసుక డంపులు సీజ్**

**50 ట్రాక్టర్ల లోడుల ఇసుక స్వాధీనం**

**అక్రమ ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపుతున్న పోలీసులు: సీపీ గౌష్ ఆలం**

కొత్తపల్లి మండలం జూన్ 18 నీలగిరి వార్త

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా, నిల్వలను అరికట్టేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈరోజు ఉదయం కొత్తపల్లి మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాజీపూర్ గ్రామ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన 2 భారీ ఇసుక డంపులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు గుర్తించి, సీజ్ చేశారు. సీజ్ చేసిన ఈ రెండు డంపుల్లో మొత్తం 50 ట్రాక్టర్ల లోడుల ఇసుక ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. స్వాధీనం చేసుకున్న ఇసుక నిల్వలను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమంగా తవ్వడం, నిల్వ చేయడం, రవాణా చేయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాపై జిల్లా వ్యాప్తంగా నిరంతర నిఘా కొనసాగుతుందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై మైనింగ్ చట్టాలు, ఇతర సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో తన కుమార్తెను చేర్పించిన మైనంపల్లి సర్పంచ్ రామ్ సింగ్






### ఆదర్శంగా నిలిచిన మైనంపల్లి సర్పంచ్ ఆదర్శం!

**దేవరకొండ నీలగిరి వార్త**

నేటి కార్పొరేట్ విద్యా వ్యాపార యుగంలో, తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లోనే చదివించాలని తల్లిదండ్రులు పోటీ పడుతుంటారు. అయితే, అందరికీ అందుబాటులో ఉండేలా, నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ దిశగా దేవరకొండ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మైనంపల్లి సర్పంచ్ కోర్ర రామ్ సింగ్ – గౌతమి దంపతులు ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. తమ కుమార్తె కోర్ర గీతికను నాలుగవ తరగతిలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, ఆదర్శంగా నిలిచారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుచూపుకు మద్దతు:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యాశాఖ మంత్రిగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు. 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్' ఏర్పాటు, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, పాఠశాలల ఆధునీకరణ ద్వారా కార్పొరేట్ స్థాయి విద్యను సామాన్యులకు చేరవేస్తున్నారు. ఈ ముందుచూపును సర్పంచ్ రామ్ సింగ్ హర్షించారు. స్వయంగా హైకోర్టు న్యాయవాదిగా సర్పంచ్ గా, ఆర్థిక స్తోమత ఉండి కూడా, తాను చదువుకున్న ప్రభుత్వ బడిలోనే తన బిడ్డను చేర్పించడం ద్వారా గ్రామస్తులలో నమ్మకాన్ని కలిగించారు.

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రశంసలు:

సర్పంచ్ రామ్ సింగ్ దంపతుల నిర్ణయాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే ప్రజాప్రతినిధులు, వారి పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించడం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఒక పిలుపునిచ్చారు:ప్రజా ప్రతినిధులు ఎవరైనా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే, ఆ పాఠశాలలోనే వారిని ఘనంగా సన్మానించి, అభినందన సభను ఏర్పాటు చేస్తాను.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి భరోసా:గతంలో ఎన్నడూ లేని విధంగా, పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే ప్రభుత్వం పుస్తకాలు, యూనిఫామ్స్, నోట్ బుక్స్ అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. వీటితో పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం నాణ్యమైన భోజనాన్ని ప్రభుత్వం అందిస్తోంది. ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుంటే గ్రామాల్లో పాఠశాలల రూపురేఖలు మారి, విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

నిజమైన ప్రజా సేవకుడు అంటే పదిమందికి ఆదర్శంగా నిలవాలని రామ్ సింగ్ నిరూపించారు. ప్రభుత్వ పాఠశాలలు కేవలం పేదలకు మాత్రమే కాదు, అన్ని వర్గాల వారికి నాణ్యమైన విద్యను అందించే 'జ్ఞాన దేవాలయాలు' అని ఆయన నిరూపించారు. సర్పంచ్ దంపతుల బాటలో మరికొంతమంది తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకు వస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంజి భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయుడు జి. జగదీష్,అంగన్వాడి టీచర్ కమలమ్మ తదితరులు ఉన్నారు.

# దేవరకొండ 20వ వార్డులో 'మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్' చేపట్టిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తన పాలన ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా, పట్టణంలోని 20వ వార్డులో ఆయన 'మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్' కార్యక్రమాన్ని నిర్వహించి, నేరుగా ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో భాగంగా వార్డు ప్రజలు పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా, గాంధీనగర్‌లో నివసిస్తున్న ఒక నిరుపేద కుటుంబం యొక్క ఇబ్బందులను గమనించి, వారికి తక్షణమే 'ఇందిరమ్మ ఇల్లు' మంజూరు చేయించారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి వార్డులోనూ మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ప్రజలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేష్, కమిషనర్ రామదుర్గారెడ్డి, విద్యుత్ ఏఈ రాజేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ గౌడ్, ఏఈ రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మోర అశోక్, హనుమంతు వెంకటేష్ గౌడ్, గుర్రం నిరంజన్, వార్డు ఎస్కే నవీద్, కేతావత్ అజయ్ చంద్ర, హనుమంతు సాయి చంద్ర గౌడ్, కోఆప్షన్ సభ్యులు నేతాల భాగ్యలక్ష్మి శ్రీనివాస్, మాకం మహేష్, కుంచకూరి లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కిన్నెర హరికృష్ణ, ఉప్పల శ్రీనివాస్, గాజుల మురళి, సాయినాథ్ రెడ్డి, స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ గరుడాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి వెల్లువలా వస్తున్న విరాళాలు!శ్రీ

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణంలో నిర్మితమవుతున్న గరుడాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణ కార్యక్రమం వేగంగా, భక్తిపూర్వకంగా సాగుతోంది. ఈ పుణ్యకార్యంలో భాగస్వాములయ్యేందుకు స్థానిక దాతలు విశేషంగా ముందుకొస్తున్నారు. ఆలయ నిర్మాణం కోసం పలువురు దాతలు ఆర్థిక సాయాన్ని గురువారం దేవాలయంలో అందించారు. ఆలయ కమిటీ తెలిపిన వివరాల ప్రకారం, ఈ దివ్య కార్యంలో భాగస్వాములైన దాతల వివరాలు ఇవి:

వద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి సౌభాగ్యవతి స్వప్న : రూ. 1,00,116/-

కొత్త సుబ్బారావు సౌభాగ్యవతి సావిత్రి : రూ. 1,00,116/-

నాల్గ రమేష్ సౌభాగ్యవతి శ్రావణి : రూ. 1,00,116/-

బండారు వెంకటరమణ సౌభాగ్యవతి జ్యోతి : రూ. 1,00,116/-

### భక్తులకు కమిటీ విజ్ఞప్తి

విరాళాలు అందించిన దాతలందరికీ ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలియజేసింది. "దాతల కుటుంబాలపై గరుడాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, వారు ఆశించిన కోరికలు నెరవేరాలని, తలపెట్టిన పనులన్నీ జయప్రదం కావాలని స్వామిని ప్రార్థిస్తున్నాము" అని కమిటీ పేర్కొంది.?రాబోయే రోజుల్లో కూడా భక్తులు, దాతలు ఈ మహత్తర నిర్మాణంలో తమ వంతు సహకారాన్ని అందించి, స్వామి వారి ఆశీస్సులను పొందాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఆలంపల్లి నరసింహ , ప్రధాన కార్యదర్శి దొడ్డి అశోక్ సభ్యులు దొడ్డి వెంకటేశ్వర్లు, ఇమ్మడి భద్రయ్య, గోవిందు శేఖర్, అనబోలు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి పెద్దపీట:

**- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా, రాబోయే రోజుల్లో ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హామీ ఇచ్చారు. గురువారం నాడు ఆసుపత్రి ఆవరణలో చేపట్టనున్న రోడ్డు పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలను కల్పిస్తామని స్పష్టం చేశారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులను విస్తరిస్తున్నామని, ఆసుపత్రిలో డాక్టర్ల సంఖ్యను కూడా పెంచడం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా వైద్య సేవలను మరింత బలోపేతం చేస్తామని ఆయన తెలిపారు.?ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి, ఏఈ రాజు, డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, స్థానిక నాయకులు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# దేవరకొండ ఆర్టీసీ డిపోను సందర్శించిన ఆర్ఎం

## దేవరకొండ ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్ఎం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఆర్టీసీ డిపోను నల్గొండ రీజియన్, రీజినల్ మేనేజర్ టీ. జోత్స్న గురువారం సందర్శించారు. డిపో మేనేజర్ విజయకుమారి, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎంఎఫ్ వెలుగు కృష్ణయ్య పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిపో ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం ఉద్యోగులను, కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సంస్థ ఉద్యోగులు, కార్మికులందరూ సమిష్టిగా ఐక్యతతో పనిచేస్తూ డిపోను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలని సూచించారు. ప్రయాణికులకు మర్యాదపూర్వక సేవలు అందిస్తూ మంచి పేరు తేవాలన్నారు. సంస్థ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. ఉద్యోగుల శ్రేయస్సు కోసం ఉన్నతాధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ నాయకుల అరెస్టు..

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :**

పెండింగ్ స్కాలర్షిప్ విడుదల చేయాలని కోరుతూ గురువారం సీఎం క్యాంపు కార్యాలయాశీ ముట్టడికి బయలుదేరుతున్న టిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులను మండల విద్యార్థి విభాగ నాయకుడు మేకల వీరబాబు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ విద్యార్థులకు పెండింగ్ స్కాలర్షిప్ , ఫీజు రీయింబర్స్మెంట్స్ విడుదల చేయాలని, లేని పక్షంలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగ ఆధ్వర్యంలో రాస్తారోకోలు ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. టిఆర్ఎస్ నాయకులకు అరెస్టులు కొత్తేమీ కాదని, అన్నారు. అరెస్ట్ అయిన వారిలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి శీను, నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు భువనగిరి ఉపేందర్, మైనార్టీ సెల్ నాయకులు ఎస్కే జలీల్, ఎండి రఫీ, నాయకులు శ్రీరాముల శేషు బడుగుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



# దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ

**విలువలతో కూడిన విద్యతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**లాల్ పహాడ్ భాష్యం పబ్లిక్ స్కూల్ ప్రారంభం**

నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తోందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నియోజక వర్గంలోని జిల్లేడు చౌదరిగూడెం మండలం లాల్ పహాడ్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భాష్యం పబ్లిక్ స్కూల్‌ను గురువారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. విద్యను వ్యాపారంగా కాకుండా సామాజిక బాధ్యతగా భావించి గ్రామీణ ప్రాంతాల నిరుపేద విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.



## వసతి గృహాల్లో నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ**

తాండూరు, జూన్ 18

: వసతి గృహాల్లో నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. గురువారం తాండూర్ మున్సిపల్ పరిధిలో జిల్లా కలెక్టర్ పర్యటించి వివిధ అభివృద్ధి పనులతో పాటు వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ నిర్వహణ సక్రమంగా నిర్వహించాలన్నారు. మిషన్ భగీరథ మంచినీటి ట్యాంకు పనులను నాణ్యతతో చేపట్టాలని ఆయన తెలిపారు. శాంతినగర్ పార్కులో వివిధ పరికరాలను సమకూర్చి అభివృద్ధి పర్చాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 2బి.హెచ్.కె ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి మౌలిక సదుపాయాలతో సిద్ధం చేయాలని ఆయన తెలిపారు. గిరిజన, మైనారిటీ బాలికల సంక్షేమ వసతి గృహాలలో వంట గది, నిత్యావసర సరుకుల నిల్వ గదిని పరిశీలించి గడువు తేదీ పూర్తయిన సరుకులను వాడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆకస్మిక తనిఖీల్లో మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి, హౌసింగ్ డిఈ మహమ్మద్ ఖలీముద్దీన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# అర్కతల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి పామేనా భీమ్ భరత్





**ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల నెరవేరింది - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య**

**కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడైనా పేదల పక్షాన పని చేస్తుంది. నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవాబుపేట్ మండలం

నవాబ్ పెట్ మండలం అర్కతల గ్రామాలలో మద్దికుంట నవనీత విట్టల్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఈరోజు ఘనంగా ప్రారంభించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడైనా ఏనాడైనా పేదల పక్షాన ఉంటుందని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను మంజూరు చేస్తూ పేదల పక్షాన దేవునిలా నిలబడి పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు..

ఈ కార్యక్రమంలో. ,బి బ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి , ఆర్క తల. నాయకులు గంజాయి రాములు, నవాబ్ పెట్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి శేఖర్, మంగలి బుచ్చి రాములు,, ఫుల్ మామిడి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఫుల్ మామిడి ఇందిరమ్మ కమిటీ మెంబర్ తెలుగు శ్రీనివాస్, సీనియర్ నాయకులు , స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వనస్థలి పురంలో ఘనంగా వెస్టర్న్ లేడీస అపెరల్ షోరూం ప్రారంభోత్సవం

హయత్ నగర్ నీలగిరి వార్త:

వనస్థలిపురం డీ-మార్ట్ ఎదురుగా విజయవాడ జాతీయ రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన 'వెస్టర్న్' లేడీస్ అపెరల్ షోరూం గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిగ్ బాస్ ఫేమ్ 'కిర్రాక్ సీత' విచ్చేసి రిబ్బన్ కట్ చేసి షోరూం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె షాప్ అంతా కలియ తిరుగుతూ సందడి చేశారు. ఫ్యాన్స్ పోటీపడి ఆమెతో సెల్ఫీలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కిర్రాక్ సీత మాట్లాడుతూ.. వనస్థలిపురంలో ఈ 'వెస్టర్న్' స్టోర్ ఓపెనింగ్ కి రావడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ చాలా ట్రెండీగా ఉండే టాప్స్, ఫ్రాక్స్, నైట్ వేర్, జీన్స్ అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. ముఖ్యంగా ప్రస్తుతం ట్రెండింగ్ లో ఉన్న 'కొరియన్ టాప్స్' కలెక్షన్ తనకు బాగా నచ్చిందని, అవి చాలా ఆకర్షణీయంగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. తన సోదరుడు హరి ఈ షోరూం కోసం ఎంతో కష్టపడ్డాడని, అతనికి శుభాకాంక్షలు తెలుపుతూ.. అమ్మాయిలంతా తప్పకుండా ఒకసారి ఈ స్టోర్ ని సందర్శించాలని ఆమె కోరారు.షోరూం నిర్వాహకుడు చవాన్ హరిచరణ్ మాట్లాడుతూ.. వనస్థలిపురం డీ-మార్ట్ కి ఎదురుగా ఈ నూతన 'వెస్టర్న్' బ్రాండ్ షోరూంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ వద్ద కొరియన్ మోడల్స్ తో పాటు నార్మల్ జీన్స్, టాప్స్, ప్లాజో లాంటి ఎన్నో వెరైటీలు ఉన్నాయన్నారు. తమ వద్ద ప్రత్యేకంగా డిస్కొంట్లు అని కాకుండా, ముందు నుంచే అత్యంత తక్కువ మరియు అందుబాటు ధరలకే నాణ్యమైన దుస్తులను విక్రయిస్తున్నామని స్పష్టం చేశారు. తమ స్టోర్ లో బ్యాగీ జీన్స్, ప్లాజో ప్యాంట్స్, కో-ఆర్డ్ సెట్స్, షార్ట్ అండ్ లాంగ్ ఫ్రాక్స్, వన్ పీస్, స్కిన్ ఫిట్, టీ-షర్ట్స్, స్కర్ట్స్ వంటి అన్నీ రకాల వస్త్రాలు లభిస్తాయని తెలిపారు. కస్టమర్లు ఒకసారి షోరూంకి విచ్చేసి ధరలు మరియు క్వాలిటీ పరిశీలించాలని ఆయన కోరారు.



## ఆడపిల్ల భారం కాదు, కుటుంబానికి వెలుగునిచ్చే ద్వీపం

**- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

తాండూరు, జూన్ 18 :

ఆడపిల్ల భారం కాదు, కుటుంబానికి వెలుగునిచ్చే ద్వీపం అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో తాండూరు మండలం, పట్టణానికి చెందిన 164 మంది లబ్ధిదారులకు రూ.1,64,19,024/- విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి మహిళా సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు. జూన్ 25 నుంచి సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియ ప్రారంభం కానుందని, అర్హులైన ఓటర్లందరూ పాల్గొని సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మున్సిపల్ కౌన్సిలర్ లు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీడీవో, రెవిన్యూ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.





# ఎల్లకొండ గ్రామంలో ప్రాథమికున్నత పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ





**విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి**

**ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్**

. నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం

నవాబుపేట పరిధిలోని ప్రాథమికున్నత పాఠశాలలో ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్. ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు విద్యా పరంగా ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కొండలు యాదవ్ విద్యార్థులకు స్వయంగా నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి విద్యార్థులే రేపటి భారత దేశ భవిష్యత్తని, విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదవాలని, తల్లిదండ్రులు కూడా పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.అమ్మ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులు పాఠశాల అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీ ూ ు క ూ ు ం ా ా వ ా ల ని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు. వెంకటమ్మ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుని ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పెంటని రామచందర్,ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య,,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకొని మెరుగైన ఫలితాలు సాధించాలి

## ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

## కిట్టు యాదవ్ అగ్రి డ్రోన్స్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్**

కేశంపేట మండల కేంద్రంలో కిట్టు యాదవ్ ఏర్పాటు చేసిన అగ్రి డ్రోన్స్ సేల్స్ మరియు సర్వీస్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిదిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా షాప్‌ను ప్రారంభించిన అనంతరం యాజమాని కిట్టు యాదవ్‌ను అభినందిస్తూ,వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను రైతులకు చేరువ చేయడానికి చేస్తున్న కృషిని ప్రశంసింస్తూ వ్యవసాయంలో అగ్రి డ్రోన్ల వినియోగం రైతులకు ఎంతో ప్రయోజనకరమని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పేర్కొన్నారు. డ్రోన్ల ద్వారా పంటలపై ఎరువులు,పురుగుమందులను తక్కువ సమయంలో సమర్థవంతంగా పిచికారీ చేయవచ్చని,దీంతో సమయం, శ్రమ మరియు ఖర్చు తగ్గుతాయని అన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకోవడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెరిగి మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. రైతులకు ఉపయోగపడే ఇలాంటి సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పోమాల్ పల్లి సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి,తూర్పుగడ్డ సర్పంచ్ థౌర్యా నాయక్,మాదేవ్ పూర్ సర్పంచ్ రవీందర్ రెడ్డి,భైరఖాన్ పల్లి సర్పంచ్ తనయుడు శివ యాదవ్, మాజీ సర్పంచులు తలసాని వెంకట్ రెడ్డి,తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి, తోట ఆంజనేయులు యాదవ్, బాల్ రాజ్ గౌడ్,కృష్ణయ్య,హరీ నాయక్,మాజీ ఎంపీటీసీ యాదయ్య, సుందరపూర్ డిప్యూటీ సర్పంచ్ యారం రాంరెడ్డి,మాజీ ఉపసర్పంచులు సుదర్శన్ సెట్, రాంరెడ్డి,దీ=ా నాయకులు నరేందర్ జి,అబ్బీ శ్రీనివాస్,మని గౌడ్,నిర్దవెల్లి నాగరాజు,పల్లటి కృష్ణయ్య,కేశంపేట మురళి, తలసాని ప్రవీణ్ రెడ్డి, సత్యనారాయణ, బద్రు నాయక్,దినేష్ సాగర్, అన్వారీ రాజు,షాప్ యజమాని కిట్టు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# బండ్లగూడ అనంద్ నగర్ నాగోల్ లో ఘనంగా 'మౌని రాజశేఖర్ కలెక్షన్స్' ప్రారంభం

**నాగోల్ నీలగిరి వార్త :**

ఎల్బీనగర్ నియోజకవర్గం, నాగోల్ డివిజన్ పరిధి నాగోల్ ఆనంద్ నగర్ లోని మోర్ సూపర్ మార్కెట్ పక్కన బద్దం ధనుంజయ్ కాంప్లెక్స్ మూడో ఫ్లోర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన 'మౌని రాజశేఖర్ కలెక్షన్స్' గురువారం ఘనంగా ప్రారంభమైంది. నిర్వాహకులు మౌని రాజశేఖర్ రెడ్డి తమ కుటుంబ సభ్యులు, కస్టమర్లతో కలిసి ఈ నూతన వస్త్ర దుకాణాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ స్టోర్ లో ట్రెండింగ్ ప్యాటర్న్ తో పాటు ప్రీమియం క్వాలిటీ వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా కస్టమర్లకు భారీ ఆఫర్లను ప్రకటించారు. ముందుగా బిల్ చేసే 2500 మంది కస్టమర్లకు రూ.500 పైబడి విలువైన చీరను తమ స్టోర్ తరపున ఉచితంగా అందించనున్నట్లు నిర్వాహకులు మౌని రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రారంభోత్సవ స్పెషల్ ఆఫర్ కింద రూ.1090 విలువైన మైసూర్ సిల్క్ చీరను రూ.990 కే అందిస్తున్నారు. వీటితో పాటు రూ.280 నుంచి చీరలు ప్రారంభమవుతాయని, రూ.1500లకు ఒక చీర కొంటే మరొకటి ఉచితంగా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఏ లెహెంగా అయినా రూ.699 కే లభిస్తుందని, రూ.999 లకు మూడు టూ పీస్ ఫ్రాక్స్, అలాగే రూ.1000 కి రెండు త్రీ పీస్ కాటన్ సెట్లు ఇస్తున్నట్లు వివరించారు. రూ.1300 పైబడి విలువ చేసే కలంకారీ త్రీ పీస్ సెట్ ను రూ.975 కే అందిస్తున్నామని, టూ పీస్ సెట్లు రూ.460 నుంచి ప్రారంభమవుతున్నాయని తెలిపారు. స్టాక్ ఉన్నంత వరకు కొన్ని ప్రత్యేకమైన చీరలను కేవలం రూ.499 కే విక్రయిస్తున్నామని వెల్లడించారు. మొదట ఈ ఆఫర్లను కేవలం నాలుగు రోజుల కోసమే ప్రకటించినప్పటికీ, మహిళలు అధిక సంఖ్యలో కిక్కిరిసి వస్తుండడంతో కస్టమర్ల కోరిక మేరకు ఈ ఆఫర్లను మరో నాలుగు రోజుల పాటు పొడిగిస్తున్నట్లు నిర్వాహకులు మౌని రాజశేఖర్ రెడ్డి ప్రకటించారు. కావున ప్రతి ఒక్కరూ తమ స్టోర్ ను సందర్శించి ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 8309511495 నంబర్ ను సంప్రదించవచ్చు.



# రాఘవేంద్ర నగర్ కాలనీ డ్రైనేజీ మరమ్మత్తు పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీ, సీ-బ్లాక్ మెయిన్ రోడ్డులో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ల మరమ్మత్తు పనులను ఈ రోజు కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ ప్రత్యక్షంగా సందర్శించి పర్యవేక్షించారు.గత కొంతకాలంగా డ్రైనేజీ లైన్లలో ఏర్పడిన సాంకేతిక సమస్యల కారణంగా స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి మరమ్మత్తు పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను పరిశీలించిన హమీద్ పటేల్, పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, కొండాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి పనిచేస్తానని తెలిపారు. మౌలిక వసతుల మెరుగుదల కోసం అవసరమైన ప్రతి అంశంపై నిరంతరం అధికారులతో సమన్వయం చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై స్పందిస్తూ, పనుల పురోగతిని స్వయంగా పర్యవేక్షిస్తున్న హమీద్ పటేల్ ని స్థానిక కాలనీవాసులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్, వాటర్ వర్క్స్ మేనేజర్ అరుణ్, సిబ్బంది, పలువురు స్థానికులు పాల్గొన్నారు.



# ఘనంగా బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి జన్మదిన వేడుకలు.. పాల్గొన్న కంజర్ల కృష్ణమూర్తి

**రామచంద్రపురం నీలగిరి వార్త ..**

బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి ఎమ్మెల్సీ అంజి రెడ్డి జన్మదిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది . ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ నిత్యం ప్రజలతో మమేకమై ప్రజల యొక్క సమస్యలు తీరుస్తున్నటువంటి ఎమ్మెల్సీ అంజిరెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంజర్ల సునంద కృష్ణమూర్తి , రజిని, రాఘవేందర్, రాజేశ్వరి మరికొందరు బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# ఆటోలో బ్యాగ్ ను మర్చిపోయిన ప్రయాణికురాలికి అందజేసిన ఆటో డ్రైవర్ ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

బుధవారం రోజు మధ్యాహ్నం మూడు గంటలకు మియాపూర్ నుండి గండి మైసమ్మ వరకు వెళ్లిన ప్రయాణికురాలు.ఇంటికి వెళ్లి చూసుకోనుగా ఒక బ్యాగు మర్చిపోయామని గమనించి గండి మైసమ్మ చౌరస్తాలో ప్రతి ఆటోలు వెతకగా చివరికి రాత్రి 7 గంటలకు ఒక ఆటో డ్రైవర్ సలహా మేరకు మియాపూర్ ప్రెసిడెంట్ బాబు గౌడ్ ఫోన్ ద్వారా సంప్రదించగా ఆటో స్టాండు వాట్సాప్ గ్రూప్ లో వాయిస్ మెసేజ్ ద్వారా బ్యాగ్ ను ఉన్న డ్రైవర్ సంప్రదించమని తెలుపగా ఒక గంట తర్వాత నిరంజన్ అనే ఆటో డ్రైవర్ బ్యాగు తన వద్ద ఉందనితిరిగి మెసేజ్ పంపినారు. గురువారం రోజు ఉదయము ప్రయాణికురాలు ఇంద్రజక ను పిలిచి తన బ్యాగుని అందజేయగా ఆటోస్టాండ్ ప్రెసిడెంట్ కి, డ్రైవర్లు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.




# "విద్య అనే దీపం వెలిగితే, పేదరికం అనే చీకటి తొలగిపోతుంది."

## విద్యా దీపాలతో భవిష్యత్తుకు వెలుగులు

**అహ్మద్‌గూడ, నీలగిరి వార్త జూన్ 18:**

అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలోని నిరుపేద కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో తెలంగాణ డిగ్నిటీ హౌసింగ్ కాలనీస్ టు బిహెచ్కె జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత ప్రవేశాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన ఐదుగురు విద్యార్థులకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్, ది సిటీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, గౌతమీ హై స్కూల్‌లలో ఉచిత ప్రవేశాలు కల్పించారు. కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీత గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ప్రవేశ పత్రాలను అందజేశారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు.ఈ సందర్భంగా తెలంగాణ టు బిహెచ్కె జేఏసీ అధ్యక్షుడు సందీప్, కార్యదర్శి జంగిలి శివకుమార్, సభ్యుడు రాము తదితరులు మాట్లాడుతూ పేద కుటుంబాల పిల్లలకు విద్యా అవకాశాలు కల్పించడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, తమ పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించే అవకాశం కల్పించిన భవిష్యత్తులో కూడా ఇలాంటి విద్యా సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, లబ్ధిదారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# డైమండ్ షేక్ కుటుంబానికి ఆర్థిక సాయం

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

ఇటీవల వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పాల్పడిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డైమండ్ షేక్ కుటుంబాన్ని మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్, బీఆర్ఎస్ నాయకుడు మేకల రాము యాదవ్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా నందికంటి శ్రీధర్ రూ.20,000, మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ డైమండ్ షేక్ మృతి బాధాకరమని పేర్కొంటూ, ఆయన కుమార్తె విద్యకు అయ్యే పూర్తి ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మెగా రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో 27 మంది ఎంపిక

**మల్కాజిగిరి నీలగిరి వార్త జూన్ 18**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వరుణ్ మోటార్స్ (మారుతి సుజుకి--వరుణ్ గ్రూప్) ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రిక్రూట్‌మెంట్ డ్రైవ్ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగాల కోసం వంద మంది అభ్యర్థులు పాల్గొనగా, 27 మంది ఎంపికై ఉద్యోగ అవకాశాలు పొందారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బండి రాజు పర్యవేక్షణలో జరిగిన ఈ డ్రైవ్‌లో కస్టమర్ కేర్, సేల్స్, అకౌంట్స్, ఆడిట్ తదితర విభాగాలకు అభ్యర్థులను ఎంపిక చేశారు. ఎంపికైన వారికి ఆఫర్ లెటర్లను వరుణ్ మోటార్స్ ప్రతినిధులు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ బండి రాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కళాశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. రాజేష్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో కార్పొరేట్ రంగంపై అవగాహన పెంచడంతో పాటు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అడవి రాజు, అకడమిక్ కో-ఆర్డినేటర్ గుణాకర్, డాక్టర్ మల్లిక తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.



# బిఎల్ఓలు, బిఎల్ఎలకు అవగాహన కార్యక్రమం నిర్వహణ..!!

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

నవాబుపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం డిప్యుటీ ఎమ్మార్వో నవీన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓలు), బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఎలు) అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డూప్యూటీ ఎమ్మార్వో నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో బిఎల్ఓలు, బిఎల్ఎలు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ఓటరు జాబితాల రూపకల్పన, సవరణలు, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాల తొలగింపు వంటి అంశాల్లో నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు.ఓటరు జాబితా స్వచ్ఛత, పారదర్శకత కోసం ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని బిఎల్ఓలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,బిఎల్ఎలు, రెవెన్యూ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# వైకాపా నేత గూడా విజయరాజును పరామర్శించిన శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి:శ్రీ సాయి స్ఫూర్తి ఆస్పత్రి సి.ఈ.ఓ మరియు వైకాపా నాయకులు గూడా విజయరాజు ఇటీవల హైదరాబాద్‌లో చికిత్స పొంది తిరిగి తన స్వగృహానికి వచ్చారు. ఈ నేపథ్యంలో, రాష్ట్ర శాసన మండలి చైర్మన్ కొయ్యె మోషేన్ రాజు, తాళ్లపూడిలోని విజయరాజు స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. విజయరాజు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ, నాయకులు కొయ్యె దుర్గారావు, ఒంబోలు పోసిబాబు, నామా ప్రకాశం, కొమ్మిరెడ్డి నారాయణ మరియు పలువురు పాల్గొన్నారు.



# కొవ్వూరులో వరుస చోరీలు: ముగ్గురు నిందితుల అరెస్ట్, బైకులు స్వాధీనం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు: కొవ్వూరు పట్టణంలో వరుస చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల ముఠాను స్థానిక టౌన్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. లాంచీల పిడ రేవు పరిసరాల్లో చోటుచేసుకున్న పాన్ షాప్ మరియు బైకుల చోరీలపై కేసు నమోదు చేసిన 24 గంటల్లోనే నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.కేసు వివరాలు:గోకవరం గ్రామానికి చెందిన ఆబోతుల ధనుష్ (21), రామిశెట్టి ఈశ్వరస్వామి వీర్రాజు (19) అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కిల్లో పూర్ణ (19) యువకులు ముఠాగా ఏర్పడి, జూన్ 17 రాత్రి దొంగతనాలకు పాల్పడ్డారు. పాన్ షాపులో చోరీ: ఆకుల వీర నాగేశ్వరరావుకు చెందిన పాన్ షాపు తాళాలు పగలగొట్టి సుమారు రూ. 2,000 విలువైన సిగరెట్ ప్యాకెట్లను అపహరించారు. వాహనాల చోరీ:వద్దిపర్రుకు చెందిన మేక దేవి ప్రసాద్ పల్సర్ మోటార్ సైకిల్‌ను, వేములూరుకు చెందిన తిగిరిపల్లి మంగరాజు సుజుకీ స్కూటీని దొంగిలించారు.బాధితుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన టౌన్ ఇన్‌స్పెక్టర్ లిపి. విశ్వంలిమరియు సిబ్బంది, జూన్ 18 ఉదయానికే నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి దొంగిలించిన రెండు ద్విచక్ర వాహనాలను, సిగరెట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు, డీఎస్పీ జి. దేవకుమార్ పర్యవేక్షణలో ఈ కేసును త్వరితగతిన ఛేదించిన టౌన్ పోలీసులను ఎస్పీ నరసింహ కిషోర్ అభినందించారు.

# కేశంపేట్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి

## సైబర్ నేరాల నియంత్రణ, ప్రజా సేవల మెరుగుదలపై కీలక ఆదేశాలు

**షాద్ నగర్ (నీలగిరి వార్త ప్రతినిధి )**

**జూన్,18:**

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్ గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని కేశంపేట్ మండల పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ పనితీరు, శాంతిభద్రతల నిర్వహణ, నేరాల దర్యాప్తు పురోగతిపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు, పరిశుభ్రత, ప్రజలకు అందుతున్న సేవలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ముఖ్యంగా ఆస్తి నేరాలు, సైబర్ నేరాల దర్యాప్తు, నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రతి పోలీసు సిబ్బంది బహుముఖ నైపుణ్యాలు పెంపొందించుకుని అవసరమైనప్పుడు ఏ విధమైన బాధ్యతలనైనా సమర్థవంతంగా నిర్వర్తించే సామర్థ్యాన్ని అలవర్చుకోవాలని కమిషనర్ సూచించారు. సిబ్బంది కొరత ఉన్నా విధుల నిర్వహణలో లోటు లేకుండా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, ఫిర్యాదులపై వెంటనే స్పందించడం, పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయడం, శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండడం వంటి అంశాలపై ప్రత్యేకంగా దిశానిర్దేశం చేశారు. అలాగే సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచడం, మహిళలు, పిల్లల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడం, గ్రామస్థాయిలో కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి నేరాల నియంత్రణ, దర్యాప్తు నాణ్యతను పెంచాలని పేర్కొన్న కమిషనర్, పోలీస్ స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రత పాటిస్తూ పారదర్శకమైన, నాణ్యమైన పోలీసు



సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.

ఈ సందర్భంగా షాద్‌నగర్ డీసీపీ శ్రీమతి శిరీష రాఘవేందర్, ఐపీఎస్ మాట్లాడుతూ... ప్రజా భద్రత, మహిళలు, పిల్లల రక్షణ, సైబర్ నేరాల నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల అమలులో మరింత చురుకుగా వ్యవహరించాలని పోలీసు సిబ్బందికి సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, కేశంపేట్ ఎస్‌హెచ్ఓ బి. నరహరి తదితర పోలీసు అధికారులు సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా ఇసుక త్రవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు

## మూడు డ్రెడ్జింగ్ బోట్లు, రెండు లారీల సీజ్ - ఏడి మైన్స్ డి ఫణి భూషణ్ రెడ్డి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు మండలం అరికిరేవుల డెసిల్టేషన్ రీచ్‌లో జరుగుతున్న ఇసుక కార్యకలాపాలపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి జిఆర్ఎస్ ) ద్వారా అందిన ఫిర్యాదు మేరకు గురువారం గనులు మరియు భూగర్భ శాఖ, రెవెన్యూ శాఖ, నీటిపారుదల శాఖ అధికారుల సంయుక్త బృందం క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా గనులు మరియు భూగర్భ అధికారి డి ఫణి భూషణ్ రెడ్డి తెలియ చేసారు.తనిఖీల సందర్భంగా అరికిరేవుల ర్యాంపు వద్ద ఒక డ్రెడ్జింగ్ బోటు, దొండగుంట సమీపంలో మరో రెండు డ్రెడ్జింగ్ బోట్లు గుర్తించామన్నారు. విచారణలో సంబంధిత డ్రెడ్జింగ్ బోట్లు ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక త్రవ్వకం, రవాణా కార్యకలాపాలకు వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.విచారణలో ఆయా డ్రెడ్జింగ్ బోట్ల యజమాని కోపనతి సుబ్రహ్మణ్యం, గూటాల గ్రామం, పోలవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా నివాసి అని నిర్ధారణ అయిందన్నారు. నూతన ఇసుక విధానం--2024తో పాటు పర్యావరణ నిబంధనలను ఉల్లంఘిస్తూ డ్రెడ్జింగ్ బోట్లను ఇసుక త్రవ్వకాల కోసం వినియోగించినందున మూడు డ్రెడ్జింగ్ బోట్లను సీజ్ చేశారు. అనంతరం తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం వాటిని నీటిపారుదల శాఖ అధికారులకు అప్పగించారు.అదేవిధంగా నూతన ఇసుక విధానం--2024 నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి బిల్లు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ఏపీ 37 టీఈ 2778, ఏపీ 39 వై 4244 నెంబర్లకు చెందిన రెండు లారీలను గుర్తించి సీజ్ చేశారు. ఆయా వాహనాలను సురక్షిత భద్రత నిమిత్తం గోపాలపురం పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.వంతెనలకు ఇరువైపులా 500 మీటర్ల పరిధిలో ఎటువంటి ఇసుక త్రవ్వకాలు నిర్వహించినా, అలాగే నూతన ఇసుక



విధానం--2024కు విరుద్ధంగా ఇసుక త్రవ్వకం లేదా రవాణాకు పాల్పడినా సంబంధిత వ్యక్తులపై కఠిన శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ హెచ్చరించింది.సంయుక్త తనిఖీలలో గనులు మరియు భూగర్భ శాఖ రాజమహేంద్రవరం కార్యాలయ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి డి. జ్యోతిర్మయి, అసిస్టెంట్ జియాలజిస్ట్ జి. విఘ్నేశ్వరుడు, టెక్నికల్ అసిస్టెంట్లు పి.ఎన్.వి.ఎల్. శైలజ, కే. మనీషా, రెవెన్యూ శాఖకు చెందిన వీఆర్వో, నీటిపారుదల శాఖ ఐసీ అసిస్టెంట్, జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారి డి. ఫణిభూషణ్ రెడ్డి, అసిస్టెంట్ జియాలజిస్ట్ జి. విఘ్నేశ్వరుడు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మేధావుల నిర్మాణం: ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి ప్రైవేట్ పాఠశాలల వ్యామోహం కంటే, నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలలకే ప్రాధాన్యతనివ్వాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడి మండలం మలకపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించే విద్యా కానుక (కిట్స్) పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రైవేట్ పాఠశాలల్లో బస్సులు, హడావుడి తప్ప, డి.ఎస్.సి ద్వారా ఎంపికైన అర్హులైన ఉపాధ్యాయులు ఉండరు. మన దేశంలోని మేధావులు, ఐఏఎస్ అధికారులు, ప్రముఖులందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారేనని" ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, తద్వారా పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగానే పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాగులు, యూనిఫాం, షూలను ఉచితంగా అందజేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యా లక్ష్యాల సాధనలో ఏవైనా ఇతర అవసరాలు ఉంటే, దాతల సహకారంతో వాటిని కూడా పూర్తి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు విద్యా కిట్లను ఎమ్మెల్యే



స్వయంగా అందజేశారు. అనంతరం, ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన ప్రతిభావంతులైన విద్యార్థులకు దాత మద్దిపాటి ప్రభాకర్ రూ. 10,000 చొప్పున, పాఠశాల ఉపాధ్యాయ బృందం రూ. 2,000 చొప్పున నగదు పురస్కారాలను అందజేసి అభినందించారు. .ఈ కార్యక్రమంలో నాయకులు మద్దిపాటి ప్రకాశం కాకర్ల సత్యేంద్ర మద్దిపాటి రామరావ్ , మద్దుకురి సోమసుందరం కూచిపూడి గణపతి ఇమ్మణ్ణి రాధాకృష్ణ , మద్దుకురి జానకి రామయ్య చెరుకూరి వెంకట్రావ్ , గెడ్డం జగన్ , పోకనాటి ముత్యాలరావ్ నామన చిన్న బురయ్య , అన్నమరెడ్డి రమణ , ఉపాధ్యాయులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్ ఫిట్నెస్ తనిఖీలు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు : నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో, విద్యార్థుల భద్రతను పణంగా పెడుతున్న పాఠశాల యాజమాన్యాలపై మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కె.వి. శివప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల రవాణా విషయంలో ఎలాంటి అజాగ్రత్తలను సహించేది లేదని ఆయన హెచ్చరించారు.గురువారం కొవ్వూరు-దొమ్మేరు రహదారిలోని గామన్ బ్రిడ్జి వద్ద ఎంవీఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాల బస్సుల ఫిట్‌నెస్ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనేక దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వచ్చాయి: నిబంధనలకు విరుద్ధంగా కనీస అనుభవం లేని డ్రైవర్లతో బస్సులను నడిపిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. విద్యార్థుల ఎక్కడం, దిగడం పర్యవేక్షించాల్సిన అటెండెంట్లు చాలా బస్సుల్లో లేకపోవడంపై ఆయన మండిపడ్డారు. కె.వి శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల బస్సులోనూ 'వెహికల్ లొకేషన్ అండ్ ట్రాకింగ్ డివైజర్లను' అమర్చడం అత్యంత ఆవశ్యకమని . ట్రాకింగ్ పరికరాలు లేని వాహనాలను విద్యార్థుల రవాణాకు అనుమతించే ప్రసక్తే లేదని అనుభవమైన డ్రైవర్లు మాత్రమే నిర్మించాలని పరిమితం మించి విద్యార్థులను బస్సులో ఎక్కించకూడదని ప్రతి ప్రైవేటు విద్యాసంస్థల వాహనాలకు కచ్చితంగా ఫిట్నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలనిరవాణా శాఖ నిబంధనలను పాఠశాల యాజమాన్యాలు నూటికి నూరు శాతం పాటించాలని ఆయన అన్నారు తనిఖీల్లో లోపాలు ఉన్న వాహనాలను సీజ్ చేయడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంవీఐ శివప్రసాద్ హెచ్చరించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి.






**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

**వ్యవసాయం, విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.**

**ఖరీఫ్, రబీ సీజన్లకు ముందే రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.**

**సేంద్రీయ వ్యవసాయానికి మార్కెటింగ్, ప్రచారం పెంచితేనే రైతులకు పూర్తి ప్రయోజనం.**

**డీపీఆర్, టెండర్ల జాప్యం తగ్గించి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి.**

**వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య.**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, జిల్లా 'దిశ' కమిటీ కో-చైర్‌పర్సన్ డాక్టర్ కడియం కావ్య అధికారులను ఆదేశించారు. వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో ఆమె పాల్గొని పలు శాఖల పనితీరును సమీక్షించారు. ఈ సమావేశంలో తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు బలరాం నాయక్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్లు జి. సంధ్యారాణి, వై.వి. గణేష్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వ్యవసాయ రంగంపై ప్రత్యేకంగా మాట్లాడిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, రైతులకు అవసరమైన యూరియా, ఎరువులు, విత్తనాల లభ్యతపై నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. ఖరీఫ్, రబీ సీజన్లకు ముందు కేవలం పది రోజుల ప్రచార కార్యక్రమాలు సరిపోవని, కనీసం రెండు నెలల పాటు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తేనే ఫలితాలు వస్తాయని సూచించారు. రైతు కిసాన్ మేళాల్లో గుర్తించిన సమస్యలను అధికారుల స్థాయిలో పరిష్కరించాలని, రైతులతో నేరుగా సమావేశాలు నిర్వహించి పంటల నిర్వహణ, ఎరువుల వినియోగం, పురుగుమందుల నియంత్రిత వాడకంపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా హానికరమైన కలుపు మందుల వినియోగంపై నియంత్రణ అవసరమని పేర్కొన్నారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం మాత్రమే కాకుండా, ఆ ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్, బ్రాండింగ్, ప్రచారం కల్పించాలని అధికారులకు సూచించారు. రైతులు సేంద్రీయ సాగు వైపు ఆకర్షితులవ్వాలంటే మార్కెట్ హామీ ఉండాల్సిందేనన్నారు.

అంతర పంటల సాగు (ఇంటర్ క్రాపింగ్) రైతులకు నష్టనివారణతో పాటు ఆదాయం పెంచే మార్గమని పేర్కొన్న ఎంపీ, కనీసం 60 నుంచి 70 శాతం రైతులు అంతర పంటల సాగు వైపు మళ్లేలా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు. నేల ఆరోగ్య పరిరక్షణ, సాయిల్ హెల్త్ కార్డుల విస్తరణ, భూసార పరీక్షలను అన్ని మండలాలకు విస్తరించాలని అధికారులను ఆదేశించారు. దిశా సమావేశాల అసలు ఉద్దేశ్యం గ్రౌండ్ రియాలిటీని ప్రజాప్రతినిధులకు తెలియజేయడమేనని పేర్కొన్నారు, ప్రతి మూడు నెలలకు జరిగే ఈ సమీక్షా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలుపై తదుపరి సమావేశానికి స్పష్టమైన పురోగతి నివేదిక ఇవ్వాలని సూచించారు. గత సమావేశ నిర్ణయాల్లో కేవలం 20 శాతం మాత్రమే పురోగతి కనిపించిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. డీపీఆర్‌లు తయారు చేయడం, టెండర్లు పిలవడం వంటి పనుల్లో అనవసర జాప్యం వల్ల అభివృద్ధి ప్రాజెక్టులు ఆలస్యమవుతున్నాయని అన్నారు. వరంగల్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నందున అధికారులు అదే స్థాయిలో చురుకుదనం చూపాలని సూచించారు. జిల్లాలో విద్య, వైద్య రంగాల బలోపేతంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపౌట్స్ తగ్గించి ఎన్‌రోల్‌మెంట్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడంతో పాటు చిన్నారులకు గుడ్ టచ్--బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలని అన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జూన్ 18**

కరీంనగర్ జిల్లా బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ తెలిపారు. గురువారం వాగేశ్వరి డిగ్రీ కళాశాల లో కనకయ్య గౌడ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు. ఎన్నం ప్రకాష్ , మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్ మరియు రాష్ట్ర నాయకులు రంగు సంపత్ లు పాల్గొని మాట్లాడుతూ బీసీ కోసం జె ఎస్ పి మీడియా ఛానెల్ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారని దీనిని గ్రామ స్థాయి వరకు తీసుక వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ ఛానెల్ ద్వారా బీసీ నినాదాన్ని గ్రామ స్థాయి వరకు విస్తరింపచేయాలని మనవి చేశారు. అలాగే మే నెలలో బీసీ సంక్షేమ మరియు అన్ని అనుబంధ కార్యవర్గాలను రద్దు చేయడం జరిగిందని తెలిపారు. మళ్ళీ కమిటీలు ఏర్పాటు చేసే వరకు అందరూ నాయకులుగానే వ్యవహరిస్తారని అన్నారు. బీసీ నినాదాన్ని గ్రామస్తాయి వరకు బలంగా ప్రచారం చేసే వారికే కొత్త కమిటీలలో బాధ్యతలు అప్పగిస్టారని తెలిపారు. కావున కార్యకర్తలు కష్టపడి బీసీ వాదాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాచమల్ల రాజు, దొంగలు శ్రీధర్, నారోజు రాకేష్ ,ఎడ్ల సురేందర్, పెంట శ్రీనివాస్, మంతెన కిరణ్,దుంపటపల్లి మురళి, మాదాసు సంజీవ్, రామ్మూర్తి వంగల రవికుమార్,ఆశిష్ గౌడ్, బోయిని ప్రశాంత్, బియ్యని తిరుపతి, పొలవేని సంపత్, పిసర రాజు, అజయ్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో 28 రోజుల హుండీ ఆదాయం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రూ. 1,70,65,200/- నగదు రూపం లో మిశ్రమ బంగారం -- 080 గ్రాములు,500 మిల్లి గ్రాములు మిశ్రమ వెండి -- 07 కిలోల 400 గ్రాములు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 28 రోజుల కాలంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు. రూ. 1,70,65,200/- నగదు రూపం లో ఆదాయంగా వచ్చినట్లు, అదే విధంగా,మిశ్రమ బంగారం -- 080 గ్రాములు,500 మిల్లి గ్రాములుమిశ్రమ వెండి -- 07 కిలోల 400 గ్రాములు వచ్చినట్లుగా తెలిపారు.

ఈ హుండీ లెక్కింపు ఆలయ ఈఓ రమాదేవి కరీంనగర్ ఏసీ ఆఫీస్ పరిశీలకులు రాజమౌళి డీఈవో భాస్కర శర్మ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో పాటు శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి వారు తదితరులు పాల్గొన్నారు







# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన గృహాల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం గర్గుల్ గ్రామంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పూరి గుడిసెల్లో నివసిస్తున్న లబ్ధిదారులు శ్రీమతి రావుల పెద్ద ఎల్లమ్మ, శ్రీ భిక్షపతి, శ్రీమతి దానబోయిన జ్యోతికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కలెక్టర్ శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం కల్పిస్తున్న గృహ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యతతో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులు త్వరగా గృహ ప్రవేశం చేసుకునేలా అధికారులు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు జిల్లాలో మొదటిసారిగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా పూరి గుడిసెల్లో నివసిస్తున్న తమకు సొంత ఇంటి కల నెరవేరిందని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వానికి , జిల్లా పరిపాలనకు కృతజ్ఞతలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, హిమబిందు, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, సర్పంచ్ దివ్య, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా ఒలంపిక్ డే రన్ 2026 ను విజయవంతం చేయాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ నిర్ణయం మేరకు, కామారెడ్డి జిల్లా ఒలంపిక్ డే రన్ ను శనివారం 20.06.2026 నాడు నిర్వహించడం జరుగుతుందని కావున అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా చైర్మన్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మరియు కన్వీనర్ పి. అనిల్ కుమార్ మాట్లాడుతూ 20-06-2026 శనివారం నాడు ఉదయం 8.30 నుండి 10.30 వరకు, బాయ్స్ హై స్కూల్ నుండి శిశుమందిర్ హై స్కూల్ వరకు, ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ఒలంపిక్ డే రన్ 2026 ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఈ కార్యక్రమానికి ముఖ్యంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఎస్పీ మరియు ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరౌతున్నారని, ప్రతీ ఒక్కరూ పాల్గొని తమ వంతు సహాయ సహకారాలను అందించి, విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి,కన్వీనర్ కె పి అనిల్ కుమార్, మెంబర్స్ సందీప్, మధుసూదన్ రెడ్డి, సాయి మౌర్య, బాయ్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ మాధవి, కరుణశ్రీ, గోవర్ధన్, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ హీరాలాల్, రసూల్, వెంకటి, అతీకుల్లా, అశోక్, భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీనివాస్, నరేష్ రెడ్డి. సంతోష్, విజయ్ కుమార్,శివ, పిడి లు, పి ఈ టి లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం కోనరావుపేట మండలం మామిడిపెల్లి గ్రామానికి చెందిన "చింతలపెల్లి తిరుపతి రెడ్డి" రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ సర్పంచ్ తిరుపతి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లా గౌడ్ అన్నాడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 18:**

లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని లిజిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్ హాల్లో జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పాల్గొన్నారు. పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ లేఔట్ అనుమతులకు వచ్చిన 17 దరఖాస్తులను కమిటీ పరిశీలించిందని అన్నారు. లేఔట్ అనుమతులను మంజూరు చేసే సమయంలో తప్పనిసరిగా ఎటువంటి వాటర్ బాడి ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో రాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. లేఔట్ లో అప్రోచ్ రోడ్డు 18 మీటర్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లే ఔట్ లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని, ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ లలో అనుమతులు జారీ చేయడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్, మండల సర్వేయర్, ఆర్డిఓ లు సంయుక్తంగా లేఔట్ దరఖాస్తును చుట్టు పక్కల సర్వే నెంబర్లను పరిశీలించి రిపోర్ట్ అందించాలని అన్నారు. లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు ఉన్నాయా అని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా సాంకేతికతను వినియోగిస్తూ పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని, మనం జారీ చేసిన



అనుమతుల నిబంధనలను అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారు లేదో పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, ఎస్.డి.సి. సదానందం, ఇర్రిగేషన్ సిఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, పి ఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ. శ్రీనివాసా చారి, సుడా సిపిఓ రాజ్ కుమార్, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి అక్బర్ సస్పెండ్

**కొత్తగూడెం, నీలగిరి వార్త జూన్ 18:**

కొత్తగూడెం నియోజకవర్గ పార్టీ సమావేశంలో బుధవారం జరిగిన ఘటనకు ప్రధాన కారకుడైన ఎండి అక్బర్ అలియాస్ గాంధీ ని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు ప్రకటించారు. ఘటనకు బాధ్యుడైన అక్బర్ కొత్తగూడెం నియోజకవర్గంలోని 72వ (సిల్ క్యాంపస్) బూత్ కోఆర్డినేటర్ గా పనిచేస్తున్నాడని పార్టీ గుర్తించింది. జరిగిన సంఘటనను పార్టీ హై కమాండ్ సీరియస్ గా తీసుకుని.. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండేందుకు అక్బర్ పై సస్పెండ్ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి, ప్రతిష్టను దెబ్బతీసే చర్యలకు పాల్పడే వారు ఎంత స్థాయిలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఉపేక్షించబోదని తక్కెళ్లపల్లి రవీందర్ రావు స్పష్టం చేశారు.

# రైతుల నమ్మకానికి మారుపేరు స్వరాజ్ ట్రాక్టర్ లు.

## నేషనల్ హెడ్ అలోక్ గుప్తా.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ట్రాక్టర్ కంపెనీల లో అంతర్జాతీయంగా ప్రముఖంగా పేరెన్నిక గల స్వరాజ్ ట్రాక్టర్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు బట్టుపల్లి రోడ్ లోని శ్రీనివాస ఎంటర్ ప్రైజెస్ లో 50 సంవత్సరాల డీలర్ షిప్ వేడుకలను ప్రొప్రైటర్ ఏవూరి శ్రవణ్ కుమార్ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ నేషనల్ హెడ్ అలోక్ గుప్తా ముఖ్య అతిధిగా హాజరై షోరూం లో ఉన్నటువంటి వివిధ విభాగాలను ప్రారంభించి మాట్లాడారు. అంతర్జాతీయ పేరున్న స్వరాజ్ ట్రాక్టర్ లు వాణిజ్య పరంగా, వ్యవసాయ పరంగా దేశంలో వేలాది బ్రాంచ్ లను ఏర్పాటు చేసుకుని విక్రయాలు కొనసాగిస్తున్నాదని రాబోవు రోజుల్లో మరిన్ని షోరూం ల ఏర్పాటు అనుమతులు ఇస్తున్నట్లు తెలిపారు. తమ కంపెనీ ఉత్పత్తులకు అంతర్జాతీయంగా గుర్తింపు ఉందని,ఇందుకు ప్రజల నమ్మకమే కారణమని అన్నారు. ప్రొప్రైటర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో గత 50 సంవత్సరాలనుండి డీలర్ షిప్ తీసుకుని 30 వేలకు పైగా ట్రాక్టర్లు రైతులకు సరసమైన ధరల్లో విక్రయిస్తూ సేవలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ వేడుకల్లో జనరల్ మేనేజర్ అచ్చుకట్ల కుమారస్వామి, స్టేట్ హెడ్ తిరుమురుగన్, జోనల్ హెడ్ అమల్ చౌదరి, జెడ్ సి ఎం విజయ్ కిరణ్, జెడ్ సి సి ఎం ప్రదీప్ కదంనరసింహారెడ్డి,సదానందం శ్రవణ్ రాజు, రైతులు,కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.







# ఆర్ట్స్ కళాశాల సెమిస్టర్ ఫలితాలు విడుదల.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ, బీఏ ఆనర్స్, బ్యాచిలర్ ఆఫ్ వొకేషనల్ కోర్సులకు సంబంధించిన 4వ, 6వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను గురువారం కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డి విడుదల చేశారు. 6వ సెమిస్టర్లో మొత్తం 680 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 663 మంది పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 398 మంది ఉత్తీర్ణులై 60.03% ఉత్తీర్ణత నమోదైంది. 4వ సెమిస్టర్లో 1050 మంది దరఖాస్తు చేసుకోగా, 1030 మంది పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 573 మంది ఉత్తీర్ణులై 55.63% ఉత్తీర్ణత సాధించినట్లు వైస్ ఛాన్సలర్ తెలిపారు. 6వ సెమిస్టర్ ఫలితాల్లో బీఏ విభాగంలో 204 మంది పరీక్ష రాయగా 127 మంది (62.25%), బీకాం విభాగంలో 176 మందిలో 96 మంది (54.54%), బీఎస్సీ విభాగంలో 259 మందిలో 159 మంది (61.38%), బీఏ ఆనర్స్లో 21 మందిలో 13 మంది (61.90%) ఉత్తీర్ణులయ్యారు. బ్యాచిలర్ ఆఫ్ వొకేషనల్ కోర్సులో పరీక్షకు హాజరైన ముగ్గురు విద్యార్థులు ముగ్గురూ ఉత్తీర్ణులై 100% ఫలితాన్ని నమోదు చేశారు. 4వ సెమిస్టర్లో బీఏ విభాగంలో 385 మంది పరీక్షలకు హాజరుకాగా 252 మంది (70.64%), బీకాం విభాగంలో 213 మందిలో 99 మంది (46.47%), బీఎస్సీ విభాగంలో 392 మందిలో 189 మంది (48.21%), బీఏ ఆనర్స్లో 14 మందిలో 6 మంది (42.85%) ఉత్తీర్ణులయ్యారు. బ్యాచిలర్ ఆఫ్ వొకేషనల్ కోర్సులో పరీక్షకు హాజరైన ఒక్క విద్యార్థి ఉత్తీర్ణుడై 100% ఫలితాన్ని సాధించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం ఓఎస్డీ ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి



ఆచార్య ఎస్. సత్యనారాయణ, డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ అనిల్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీలత, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ భిక్షపతి, డాక్టర్ హరికుమార్, డాక్టర్ స్వామి, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ చందులాల్, డాక్టర్ పుల్ల రమేష్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ నాగయ్య, డాక్టర్ జె.పి., డాక్టర్ సతీష్, డాక్టర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ ప్రసాద్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణను పకడ్బందీగా నిర్వహించాలి.






## ప్రతి ఓటరును ఖచ్చితంగా మ్యాపింగ్ చేయాలి.

## హన్మకొండ కలెక్టర్, వరంగల్ తూర్పు ఈఆర్వో చాహత్ బాజ్‌పాయి.

## ఎస్ఐఆర్ ప్రక్రియపై బూత్ స్థాయి అధికారులకు శిక్షణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఓటరు జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, నిర్వహించి ప్రతి అర్హుడైన ఓటరును ఖచ్చితంగా మ్యాపింగ్ చేయాలని వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా గురువాం జీడబ్ల్యూఎంసీ కౌన్సిల్ హాల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని బూత్ లెవల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 17 నుంచి 20వ తేదీ వరకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని సుమారు 230 పోలింగ్ కేంద్రాలకు చెందిన బీఎల్ఓలకు బ్యాచ్‌లవారిగాప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించనున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి బీఎల్ఓ తన పరిధిలోని ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి, భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన డిక్లరేషన్ ఫారాలను ప్రతి ఓటరుకు అందజేయాలని తెలిపారు. ఫారాల స్వీకరణకు సంబంధించిన అంగీకార పత్రాన్ని ( ఆక్నాలెడ్మెంట్) తప్పనిసరిగా పొందాలని, ఇంటింటి సర్వేలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్క అర్హుడి ఓటు కూడా మిస్ కాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఓటర్ల నమోదు, తొలగింపు, మార్పులు, చిరునామా సవరణలు తదితర అంశాల్లో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ సందీప్ కుమార్, నాగరాజు లు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అనుసరించాల్సిన విధానాలు, ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, డేటా నమోదు విధానం, ఫారాల నిర్వహణ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా సమగ్ర అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రతి నమోదు ఖచ్చితంగా జరిగేలా బీఎల్ఓలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతం కావాలంటే క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రతి బీఎల్ఓ నిబద్ధతతో విధులు నిర్వహించాలని, ప్రజలకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చే దిశగా పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ సబ్బాన్ సంబంధిత ఎన్నికల అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో భారీగా ఎస్ఐల బదిలీలు: 9 మంది మహిళా అధికారులు.


**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీగా సబ్ ఇన్‌స్పెక్టర్ల (ఎస్ఐ) బదిలీలు జరిగాయి. పరిపాలనా అవసరాలు, విధుల సమర్థ నిర్వహణలో భాగంగా మొత్తం 23 మంది ఎస్ఐలను వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాలకు బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీల్లో రికార్డు స్థాయిలో 9 మంది మహిళా ఎస్ఐలు ఉండటం విశేషం.

**ముఖ్యమైన బదిలీల వివరాలు:**

వి. భవాని: ఇంతేజార్‌గంజ్ పిఎస్
తుమ్మ శ్రావణి: మిల్స్ కాలనీ పిఎస్
డి. నిహారిక: మిల్స్ కాలనీ పిఎస్
వి. గోవర్ధన్: ఎనుమాముల పిఎస్

శాఖపరమైన అవసరాల కోసమే ఈ మార్పులు చేసినట్లు అధికారులు తెలిపారు. త్వరలోనే మరికొంత మంది అధికారుల బదిలీల జాబితా కూడా వెలువడే అవకాశం ఉందని సమాచారం.



Government of Telangana
Police Department

C.No.12/A1-Estt/2026
C.O.No. 1482/2026

Office of the Commissioner of Police,
Warangal, dt: 18-06-2026.

ORDER

Sub : Commissionerate, Warangal - Transfer and Postings of Sub-Inspectors of Police (Civil)-Orders -Issued- Reg.

****

The following Sub-Inspectors of Police of Warangal Police Commissionerate are transferred and posted to the places noted against each with immediate effect on administrative grounds.

| Sl No | Name of the SI S/Sri | Present place of working | Now Posted to |
|---|---|---|---|
| 1 | S.Mounika | WPS-II, Subedari | Kazipet PS |
| 2 | S.Kiranmayee | CCRB, Warangal | VR, Warangal and attached to Bharosa Centre, Hanamkonda |
| 3 | Ch.Lalitha | CPTC, Warangal | VR, Warangal and attached to Bharosa Centre, Jangaon |
| 4 | Thoutam Sravani | PCR, Warangal attached to Command Control | KUC PS |
| 5 | D.Niharika | PCR, Warangal attached to Command Control | Mills Colony Ps |
| 6 | V.Bhavani | VR, Warangal attached to IT Cell | Inthezargunj Ps |
| 7 | Thumma Shravani | VR, Warangal and attached to Bharosa Centre, Hanamkonda | Mills Colony PS |
| 8 | N.Sai Divya | VR, Warangal attached to IT Cell | Hanamkonda PS |
| 9 | K.Laxmi | VR, Warangal and attached to Bharosa Centre, Jangaon | Subedari Ps |
| 10 | B.Hari Krishna | CPTC, Warangal | Subedari Ps |
| 11 | CH.Raghupathi | VR, Warangal | Parkal PS |
| 12 | V.Govardhan | VR, Warangal | VR, Warangal, attached to Enumamaula PS |
| 13 | S.Rajanbabu | VR, Warangal | Narsampet PS |
| 14 | B.Ravinder | VR, Warangal | Geesugonda PS |
| 15 | L.Komurelli | Hanamkonda Traffic PS | CSB, Warangal |
| 16 | N.Ravi Kiran | Inthezargunj PS | CSB, Warangal |
| 17 | S.Venkanna | Subedari PS | CSB, Warangal |
| 18 | Shaik Janipasha | Dharmasagar PS | CSB, Warangal, attached to IT Core Cell |
| 19 | V.Naveen Kumar | Kazipet PS | CSB, Warangal, attached to IT Core Cell |
| 20 | B.Chander | Task Force | CCS, Warangal |
| 21 | M.Ramesh | Parkal PS | CCRB, Warangal |
| 22 | L.Naresh | Mills Colony PS | CCRB, Warangal |
| 23 | P.Srinivas | SHO, Inavolu PS | PCR, Warangal attached to Command Control Centre |

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No:

# నేడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని,

ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడే.

ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాట్లను.

తిలక్ రోడ్‌లోని కెవిఎస్ ఫంక్షన్ హాల్‌లో ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు స్వయంగా పర్యవేక్షించారు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఈ సందర్భంగా ఎర్రబెల్లి వినీత్ రావు మాట్లాడుతూ తమ నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు గారి జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం తమకు ఆనందంగా ఉందని తెలిపారు. సమాజంలో ఉన్న ప్రతి వర్గానికి ఉపయోగపడే విధంగా ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.అలాగే, ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించనున్నారని, అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ కళ్లద్దాలు అందజేయబడతాయని తెలిపారు. కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఈ శిబిరానికి హాజరై పరీక్షలు చేయించుకోవాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ట్రస్ట్ సభ్యులు, సేవాభావం కలిగిన యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి సహకరిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ సమయానికి హాజరై ఈ సేవా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కందిమల్ల మహేష్, కోమాకుల నాగరాజు, మూసిపెట్ల నవీన్ గౌడ్, కోటా సతీష్, మామిడాల సురేష్, గడ్డం మహేష్, రాజేష్ తదితరులు పాల్గొని ఏర్పాట్లలో భాగస్వామ్యమయ్యారు.



# కోయ, బలిజ, గిరిజన,ఎస్సి ఎస్టీ ,వెనుకబడిన, తెగలకు చెందిన జంటలకు సామూహిక వివాహాలు -- 18

ఉచితంగా పెళ్లిళ్లు చేయించడము చాలా గొప్ప సేవ.

వరంగల్ పోలీస్ కమీషనర్ సంప్రీత్ సింగ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వెనుకబడిన తెగలకు చెందిన వారికి బంగారు పుస్తెలు మట్టెలు అన్ని సమాకూర్చి 18 జంటలకు పెళ్లిళ్లు చేయడము ఎంతో అభిఅందనీయమని వరంగల్ పోలీస్ కమీషనర్ సంప్రీత్ సింగ్ అన్నారు ఈ రోజు కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించి అయన మాట్లాడుతూ ట్రస్ట్ చేస్తున్న సమాజ సేవ స్ఫూర్తిదయాకమని అన్నారు ఈ సందర్భంగా శివానందగురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపీచంద్ మాట్లాడుతూ, జూన్ 24వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సామూహిక వివాహాలు ములుగు రోడ్ లో కల సప్తదాం లో నిర్వహించనున్నట్లు తెలిపారు.సామాజిక సేవా దృక్పథంతో శివానందమూర్తి ట్రస్ట్ ఆధ్వర్యంలో 18 జంటలకు ఉచితంగా వివాహాలు జరిపించనున్నామని చెప్పారు. వివాహం చేసుకోవాలనుకుంటున్న అర్హత కలిగిన జంటలు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల వారు 98484 23133 నంబర్‌ను సంప్రదించి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు.వివాహ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ట్రస్ట్ పర్యవేక్షణలో సమన్వయంతో నిర్వహించబడతాయని, వధూవరులు మరియు వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ అంత్తయ్య, ట్రస్టీలు బందారు సాయినారాయణ, సదాశివుడు పాల్గొన్నారు కార్యక్రమ విజయవంతానికి ప్రజలు సహకరించాలని నిర్వాహకులు కోరారు.




# విమర్శలు కాదు.. ప్రజా సమస్యలపై చర్చిస్తే మంచిది

యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేముల నరేష్ బాబు

**అన్నపురెడ్డిపల్లి. జులై 18. నీలగిరి వార్త న్యూస్:**



అన్నపురెడ్డిపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేముల నరేష్ మాట్లాడుతూ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ విమర్శల కంటే ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టి ఉంటే బాగుండేదని అన్నారు,ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలపై దృష్టి సారించి పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే నాయకత్వాన్ని విమర్శించడం కంటే, ప్రజలకు ఉపయోగపడే సూచనలు చేయడం ప్రతిపక్ష బాధ్యత అని తెలిపారు,ప్రజలు ఇప్పుడు మాటలు కాదు, పనితీరును గమనిస్తున్నారు.ఎవరు ప్రజల కోసం పనిచేస్తున్నారో, ఎవరు రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్నారో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసన్నారు అన్నారు,రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు సహజమే అయినప్పటికీ, వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండి ప్రజా ప్రయోజనాలపై చర్చ జరగాలని వేముల నరేష్ సూచించారు.....

# ప్లాస్టిక్ రహిత మార్కెట్లే లక్ష్యంగా ముందుకు సాగాలి.




ప్రత్యామ్నాయ బ్యాగుల ప్రత్యేక స్టాల్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్య రక్షణకు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, మార్కెట్లను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు సమష్టి కృషి అవసరమని జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయి అన్నారు.ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో హన్మకొండ ఎక్సయిజ్ కాలనీ రైతు బజార్ లో ఏర్పాటు చేసిన జూట్, క్లాత్ బయోడిగ్రేడబుల్ బ్యాగుల ప్రత్యేక స్టాల్‌ను గురువారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం




పడుతోందని పేర్కొన్నారు.అందువల్ల ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జూట్ బ్యాగులు, క్లాత్ బ్యాగులు, బయోడిగ్రేడబుల్ బ్యాగుల వినియోగాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని సూచించారు. మార్కెట్ ప్రాంతాల్లో వ్యాపారులు, వినియోగదారులు ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా మానుకుని పర్యావరణ హిత ఉత్పత్తులను వినియోగించాలని కోరారు.ఇకపై మార్కెట్లను దశలవారీగా ప్లాస్టిక్ రహిత మార్కెట్లుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక స్టాల్ ద్వారా ప్రజలకు అందుబాటు ధరల్లో ప్రత్యామ్నాయ బ్యాగులు లభిస్తాయని, వాటిని వినియోగించడంతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు, పొరుగువారిలో కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో సీఎం హెచ్ ఓ రాజారెడ్డి, ఆర్డీఓ వెంకటేష్, బల్దియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ.

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది.

మాజీ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తూర్పు కోట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రధానంగా స్వయం సహాయక గ్రూపులలో ఉన్న మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం 37వ డివిజన్లోని తూర్పుకోట పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో చీరలను మహిళలకు అందించడం జరిగింది ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ పాల్గొని మహిళలకు చీరలు అందించడం జరిగింది.ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి తాజా మాజీ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మహిళా అక్క చెల్లెలు అందరికీ ఇందిరా మహిళా శక్తి పేరుతో నాణ్యమైన చీరలను స్వయం సహాయక సంఘాలలో సభ్యులకు అందించడంతోపాటు వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని ముఖ్యంగా రాష్ట్రంలో ఉన్న మహిళా గ్రూపులలో మహిళలు అందరిని ఆర్థికంగా అభివృద్ధి చేయడం కోసం అనేక రకాల పథకాలను స్వయం సహాయక గ్రూపులకు అనేక రాయితీలు అందిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలలో కూడా వీరిని భాగస్వామ్యం చేస్తూ పుట్టిర పరిశ్రమలు ఆర్టీసీ బస్సులో వరకు మహిళా సంఘాలకు చేయూతనిస్తూ మహిళలను కోటీశ్వరులు చేసే ప్రయత్నం చేస్తున్నారని అందుకు ముఖ్యమంత్రి కి స్థానిక మంత్రి కొండ సురేఖ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అలాగే మహిళలందరూ కూడా చీర లను తీసుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెగ్మా సీవో ప్రవీణ్ స్థానిక నాయకులు సంగరాబోయిన చందర్ అల్లం కేశవరాజు ఏసిరెడ్డి రమేష్ మాదాసి మధు, బోలుగొడ్డు శ్రీనివాస్, ఇటీనేని ప్రతాప్, యాకూబ్ పాషా లతోపాటు ఆర్పీలు కవిత కల్పన లతా రాజమణి పర్వీన్ మరియు మహిళా సంఘాల గ్రూప్ సభ్యులు ప్రజలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.పశువైద్యులు డాక్టర్ కిరణ్ కు ఘనంగా వీడ్కోలు డాక్టర్



కిరణ్ సేవలు మర్చిపోలేని.ఖిలా వరంగల్ మండలంలోని తూర్పుకోట పశువైద్యశాల లో గత ఐదు సంవత్సరాలు పనిచేసిన డాక్టర్ పున్నం కిరణ్ కుమార్ బదిలీ అయిన సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ పిఎసిఎస్ డైరెక్టర్ రైతులు స్థానిక నాయకులు అందరు కలిసి ఘనంగా వీడ్కోలు చేయడం జరిగింది ఈ సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ సువర్ణ సురేష్ శాలువా భోకే తో డాక్టర్ కిరణ్ కు సన్మానం చేసి వారు చేసిన సేవలను రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ పశువులకు ఇలాంటి ఇబ్బంది కలిగిన వైద్యం అందించి ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ వారు చేసిన సేవలకు అభినందించారు. వారు భవిష్యత్తులో మరింత మంచిగా పని చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో నూతనంగా వచ్చిన డాక్టర్ రాజు ను కూడా శాలువాతో సత్కరించే స్వాగతం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఏసీరెడ్డి రమేష్, అల్లం కేశవరాజు సంగారమైన చందర్ ప్రతాప్ మాజీ డైరెక్టర్ బిల్ల హరేందర్, రైతులు ప్రసాద్ రాకేష్ భగత్ నరేష్ కొమురయ్య సాంబయ్య మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ అబద్ధపు ప్రచారాలకు ఖమ్మం నుంచి గట్టి సమాధానం

ఉమ్మడి ఖమ్మం ప్రజలు అసత్యాలను నమ్మరు

మండల అధ్యక్షుడు పర్స వెంకట్

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 18, నీలగిరి వార్త న్యూస్**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కేటీఆర్ చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు నమ్మబోరని అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పర్స వెంకట్ తీవ్రంగా విమర్శించారు,పది సంవత్సరాల పాలనలో అభివృద్ధి పేరుతో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేసి,బంగారు తెలంగాణ అనే ఆశయాన్ని అప్పుల తెలంగాణగా మార్చిన పూర్తి బాధ్యత మీపైనే ఉందని ఆయన స్పష్టం చేశారు,అధికారంలో ఉన్నప్పుడు కమిషన్లు, అక్రమాలకు పరిమితమైన పాలన, ఇప్పుడు అధికారం దూరమైన తర్వాత అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు,ఇక పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రజల మధ్యే ఉంటూ,ప్రజల సమస్యలను తనవిగా భావించి పరిష్కరించే ప్రజానాయకుడిగా ఉమ్మడి ఖమ్మం ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు,అలాంటి నాయకుడిపై అసత్య ఆరోపణలు చేయడం రాజకీయ పతనానికి నిదర్శనమన్నారు,ప్రజల సేవలో నిబద్ధతతో ముందుకు సాగే నాయకత్వాన్ని చూసి అసూయతో జరుగుతున్న ఈ తప్పుడు ప్రచారాలను ఖమ్మం ప్రజలు గమనిస్తున్నారని, ఇలాంటి కుటిల



ప్రయత్నాలకు రాష్ట్ర ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ మోసపోరని ఆయన స్పష్టం చేశారు,చివరగా, లిపొంగులేటి శ్రీనివాసరెడ్డి పై చేసిన నిరాధార వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరబోయిన నాగేశ్వరావు,చీూఖ× మండల అధ్యక్షులు షేక్ బాజీ, మండల నాయకులు దుబ్బాకుల రాము, మరకాల లక్ష్మారెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ గఫార్,చింతం నరసింహారావు,సవలం కృష్ణ,మాయర కృష్ణయ్య,బిమిరెడ్డి రామిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు......

# రంగశాయిపేట వాస్తవ్యులు, అభ్యుదయ సేవ సమితి వ్యవస్థాపకులు మండల పరుశ రాములు నరసింహ రాములు.

తండ్రి మండల రాములు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని.

పరామర్శించి చిత్రపటానికి నివాళులు అర్పించిన బిజెపి జిల్లా నాయకులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రంగశాయిపేట్లోని వారి నివాసానికి వెళ్లి బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.వారితో పాటు బీజేపీ వరంగల్ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి కపిల్ కుమార్, జిల్లా నాయకులు మదాసు రాజు, శ్రీరామోజు మోహనాచారి, కర్నె రవీందర్, షేర్ల అనిల్ కుమార్, మండల పరమేశ్వర్ పాల్గొన్నారు.



# కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ







**స్టేషన్ పరిసరాలు, రికార్డులు, సిబ్బంది పనితీరును పరిశీలన.**

**ప్రతి కేసు వివరాలను సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశం.**

**నేర నియంత్రణే లక్ష్యం.. రౌడీ షీటర్లు, కేడీలపై ప్రత్యేక దృష్టి**

**జిల్లా ఎస్పి శ్రీ యం. రాజేష్ చంద్ర ఐపిఎస్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ గురువారం కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ తనిఖీల్లో భాగంగా స్టేషన్ పరిసరాలు, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ మరియు సిబ్బంది పనితీరును ఆయన నిశితంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై రోల్ కాల్ ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, వారు నిర్వహిస్తున్న విధులు, బాధ్యతలపై ఆరా తీశారు. స్టేషన్ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఎస్పీ, ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులోనూ నాణ్యమైన దర్యాప్తు జరగాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో పెండింగ్ కేసుల పరిష్కారానికి ఒక ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, దాన్ని పక్కాగా అమలు చేయాలని స్పష్టం చేశారు. అలాగే, స్టేషన్‌కు సంబంధించిన అన్ని రికార్డులను నిర్ణీత గడువులోగా సీసీటీఎన్ఎస్ పోర్టల్‌లో నమోదు చేసి, ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణపై స్పందిస్తూ.. పట్టణంలో వాహనాల తనిఖీలు, నాకాబందీలు, ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం నిర్వహిస్తూ అనుమానిత వ్యక్తులు, వాహనాలపై గట్టి నిఘా ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, కేడీలు, పాత నేరస్థుల వివరాలపై ప్రతి సిబ్బందికీ పూర్తి అవగాహన ఉండాలని ఎస్పీ పేర్కొన్నారు. పగలు, రాత్రి సమయాల్లో బీట్‌లను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ ఆన్‌లైన్ రికార్డులను అప్‌డేట్ చేయాలన్నారు. వీటితో పాటు సైబర్ నేరాలు, ఆస్తి నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళల భద్రత వంటి కీలకమైన అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.సిబ్బందిని ఉద్దేశించి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, వృత్తిపరమైన నైపుణ్యంతో పనిచేయాలని సూచించారు. తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించాలని స్పష్టం చేశారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను ఓపికగా విని, చట్టబద్ధంగా సత్వర పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణే కామారెడ్డి పోలీసుల ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. నేర రహిత సమాజ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, పోలీసులకు సహకరిస్తూ అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం అందించాలని కోరారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సైబర్ నేరాలు కూడా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని లింకులు, ఫోన్ కాల్స్, ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో ఎలాంటి సమస్య ఎదురైనా తక్షణమే పోలీసులను ఆశ్రయించాలని, వారి రక్షణకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు."మీ భద్రత -- మా బాధ్యత" అనే నినాదంతో ప్రజలకు మరింత చేరువగా, మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు కామారెడ్డి పోలీసులు కట్టుబడి ఉన్నారని ఎస్పీ పేర్కొన్నారు.

# ప్రతినెలా 100కు పైగా మొబైల్ ఫోన్ల రికవరీ

**ఈ ఏడాది ఇప్పటివరకు ?1.05 కోట్ల విలువైన 658 ఫోన్లు స్వాధీనం**

**గత 30 రోజుల్లోనే ?25.44 లక్షల విలువైన 159 మొబైల్ ఫోన్లు రికవరీ చేసిన ప్రత్యేక బృందం**

**సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు 4,939 మొబైల్ ఫోన్లు గుర్తింపు -- ?7.90 కోట్ల విలువైన ఫోన్లు బాధితులకు అప్పగింత**

**జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మొబైల్ ఫోన్ పోయిందని లేదా చోరీకి గురైందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, 'సిఈఐఆర్' పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సులభంగా తిరిగి పొందవచ్చని కామారెడ్డి జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. ప్రస్తుత డిజిటల్ కాలంలో మొబైల్ ఫోన్ అనేది కేవలం సమాచార సాధనం మాత్రమే కాకుండా బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత ఫోటోలు, కీలకమైన డేటాను కలిగి ఉండే అత్యంత ముఖ్యమైన పరికరమని ఆయన పేర్కొన్నారు. ఫోన్ పోగొట్టుకోవడం వల్ల వ్యక్తిగత భద్రతకు, గోప్యతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నందున, జిల్లా పోలీసు యంత్రాంగం మొబైల్స్ రికవరీపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని వివరించారు.బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలనే లక్ష్యంతో ఇన్‌స్పెక్టర్ సంపత్ పర్యవేక్షణలో, ఆర్ఎస్ఐ బాలరాజు మరియు ఐదుగురు కానిస్టేబుళ్లతో కూడిన ఒక ప్రత్యేక సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ బృందం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రతి నెల సగటున 100కు పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తూ బాధితుల్లో నమ్మకాన్ని పెంపొందిస్తోందని కొనియాడారు. జిల్లాలో రికవరీల గణాంకాలను వెల్లడిస్తూ.. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత 30 రోజుల్లోనే ?25.44 లక్షల విలువైన 159 మొబైల్ ఫోన్లను రికవరీ చేశామని, అలాగే ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు ?1.05 కోట్ల విలువైన 658 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గత ఏడాది కూడా సుమారు ?3 కోట్ల విలువైన 1,834 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని గుర్తుచేశారు.సిఈఐఆర్ పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు కామారెడ్డి జిల్లాలో మొత్తం 4,939 మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి, గుర్తించి.. సుమారు ?7.90 కోట్ల విలువైన ఫోన్లను బాధితులకు విజయవంతంగా అప్పగించడం జరిగిందని ఎస్పీ సగర్వంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మొబైల్ రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రత్యేక బృందాన్ని ఆయన అభినందించారు.మొబైల్ ఫోన్ పోయిన వెంటనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని, కాలయాపన చేయకుండా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు, దుర్వినియోగం కాకుండా సిమ్ కార్డును బ్లాక్ చేయాలని సూచించారు. అనంతరం అధికారిక వెబ్‌సైట్ ) లో ఫోన్ ఐఎంఈఐ నంబర్‌ను బ్లాక్ చేయాలని కోరారు. పోయిన మొబైల్ ఫోన్ల ద్వారా సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉన్నందున, గుర్తుతెలియని లింకులు, అనుమానాస్పద కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.రికవరీ అయిన మొబైల్ ఫోన్లను పొందేందుకు బాధితులు తమ వద్ద ఉన్న సంబంధిత ధ్రువపత్రాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్ఎస్ఐ బాలరాజు (ఫోన్: 8712686114) ని సంప్రదించి తమ మొబైల్ ఫోన్లను పొందవచ్చని తెలిపారు.



# సిరిసిల్లలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు పర్యటన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

- సిరిసిల్ల జిల్లా దవాఖాన లో చికిత్స పొందుతున్న చిన్నారులకు పరామర్శ
- సెస్ చైర్మన్ చిక్కాల రామారావు తనయుడు ఆశ్విన్ రావు కు నివాళులు
- సీనియర్ జర్నలిస్ట్ టీవీ నారాయణకు పరామర్శ

రాజన్న సిరిసిల్ల జిల్లాలో గురువారం బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి టీ హరీష్ రావు పర్యటించారు. సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు తనయుడు ఆశ్విన్ రావు ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి హాజరయ్యారు. అశ్విన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సిరిసిల్ల లోని జిల్లా దహన లో తంగళ్ళపల్లి మండలం కేసీఆర్ నగర్ లో పానీపూరితిని తీవ్ర అస్వస్థకు గురైన చిన్నారులను దవాఖానలో పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం సిరిసిల్లలోని సీనియర్ జర్నలిస్ట్ టీవీ నారాయణను పరామర్శించారు. ఇటీవలే టీవీ నారాయణ తల్లి వెంకటలక్ష్మి మృతి చెందగా, వారి నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ నారదా సు లక్ష్మణరావు, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బి ఆర్ ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగరావు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ,మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్,బొల్లి రామ్మోహన్, పార్టీ నేతలు తదితరులు ఉన్నారు.











# సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సు పోస్టర్ విడుదల..

**మీరగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జూన్ 18**

కరీంనగర్: స్కిల్‌ఫోర్జ్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 20న కరీంనగర్ గణేష్‌నగర్‌లోని అదితి బ్యాంక్వెట్ హాల్‌లో నిర్వహించనున్న సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సు పోస్టర్‌ను టీఎన్జీఓస్ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాల నుంచి రక్షణ పొందాలంటే ప్రతి ఒక్కరికీ అవగాహన,అత్యవసరమని, "ఒక్క క్లిక్ చేసే ముందు ఒక్కసారి ఆలోచించాలి" అనే జాగ్రత్తను అలవాటు చేసుకోవాలని సూచించారు.దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం సైబర్ మోసగాళ్లు మొబైల్ ఫోన్ల ద్వారా ప్రజలను లక్ష్యంగాచేసుకుంటున్నారని, ఓటీపీలు, ఫేక్ లింకులు, డిజిటల్ చెల్లింపుల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు అవగాహనే ప్రధాన ఆయుధమని పేర్కొంటూ, ఈ ఉచిత సదస్సుకు యువత, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలోహాజరైసద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్, రాగి శ్రీనివాస్, సర్దార్, ఆర్మీందర్ సింగ్ రాజేష్ భరద్వాజ్,వాస్తవికు, కోట రామస్వామి, శంకరయ్య, జీవన్,జీనియస్ అకాడమీ చైర్మన్ అనూప్ నారాయణ, నరసయ్య, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు మరియు నిర్వాహకులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికుల రిలే దీక్షలు

## రెండు రోజుల దీక్షలు విజయవంతం చేయాలని సిఐటియు పిలుపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ కార్యాలయం వద్ద రెండు రోజులు రిలే దీక్షలు ప్రారంభించారు . ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం వారిని పట్టించుకోవాలని వారి ఈ చిన్న డిమాండ్లు మున్సిపల్స ఇబ్బందికి పెర్మనెంట్ కనీస వేతనం 26 వేల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ హెల్త్ ఇన్సూరెన్స్ 60 సంవత్సరాలు పైబడిన అనారోగ్యం పాలైన మరణించిన కార్మికుల స్థానంలో కుటుంబ సభ్యులకు పని కల్పించాలని ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని సిఐటియు అనుబంధ సంస్థతో రిలే దీక్ష చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం వెంటనే వీరిని గుర్తించి తమ డిమాండ్లను పరిష్కరించాలని పత్రికాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రతినిధులు మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.






## ప్రజల ప్రయాణ సౌకర్యానికి మరో ముందడుగు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మెట్ పల్లి నుండి వేములవాడ కు నూతన బస్ సర్వీస్ ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్మెట్‌పల్లి నుండి పెద్దగుండు, కొనరావుపేట, ఊటుపల్లి, భూషణ్‌రావుపేట, చింతకుంట, తండ్రియాల ఎక్స్ రోడ్డు, రుద్రంగి, చందుర్తి మీదుగా వేములవాడ వరకు నూతన బస్సు సర్వీసును రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు...

ఈ నూతన బస్సు సర్వీస్ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలతో పాటు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి (రాజన్న) ఆలయానికి వచ్చే భక్తులకు కూడా ప్రయాణం మరింత సులభతరం కానుంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, వ్యాపారులు మరియు రాజన్న దర్శనానికి వచ్చే భక్తులు ఈ బస్సు ద్వారా ఎంతో ప్రయోజనం పొందనున్నారు... ప్రజల అవసరాలను గుర్తించి, గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆధ్యాత్మిక పర్యాటక అభివృద్ధికి కూడా తోడ్పడేలా ఈ బస్సు సర్వీస్ అందుబాటులోకి రావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.







# సచివాలయం ముట్టడికి జర్నలిస్టుల యత్నం





### అడ్డుకున్న పోలీసులుగన్ పార్కు వద్ద అరెస్టులు

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతిని జూన్ 18:**

రాష్ట్ర ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్య వైఖరికి నిరసనగా,తమ డిమాండ్ల సాధనకై గురువారం జర్నలిస్టులు "ఛలో హైదరాబాద్"కార్యక్రమం నిర్వహించారు. గన్ పార్క్ నుంచి సచివాలయం ముట్టడికి బయలుదేరిన జర్నలిస్టులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఛలో హైదరాబాద్" పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి తరలివచ్చిన జర్నలిస్టుల గన్ పార్క్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక,రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య గన్ పార్క్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలు పెట్టి నివాళులర్పించారు.అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పన్నెండేళ్ళుగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు వివక్ష చూపుతున్నారని విమర్శించారు .తెలంగాణ కోసం తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన జర్నలిస్టులను పాలకులు చిన్నచూపు చూడడం దుర్మార్గమని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ, జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మొండి చేయి చూపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణలో అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని, రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ ఇవడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలని, ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డుతో పాటు హెల్త్ కార్డు ఇవ్వాలని, గ్రేటర్ హైదరాబాద్ తో సహా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ తో రెగ్యులారిటీ ఉన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని,జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఉచిత విద్యను అందించాలని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతి జర్నలిస్టుకు ఉచిత బీమా పథకం ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులకు పెన్షన్లు ఇవ్వాలని, జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ లో రూ.100 కోట్లు కేటాయించాలని, జర్నలిస్టుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు.

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బీసీ సంఘాలు భాగస్వాములు కావాలి పొలాస నరేందర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్ తెలంగాణ రాష్ట్రంలో జూన్ 25 నుండి జూలై 24 వరకు జరగనున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ – స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో బీసీ సంఘాలు క్రియాశీలకంగా పాల్గొని పారదర్శకతకై కృషి చేయాలని బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో జరుగుతున్న జనాభా లెక్కల ప్రక్రియ సిబ్బందితోనే, బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఈ "సర్" ప్రక్రియను సమాంతరంగా నిర్వహించేలా కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ఖరారు చేసిందని ఆయన గుర్తుచేశారు. ఈ ప్రక్రియలో అర్హులైన ఓటర్లకు భరోసా కల్పిస్తూ, కేవలం అర్హత గల వారి పేర్లను మాత్రమే జాబితాలో ఉంచేలా మరియు అనర్హుల పేర్లను తొలగించేలా క్షేత్రస్థాయిలో నిరంతరం క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన కోరారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, కీలకమైన వజ్రాయుధం లాంటిదని పేర్కొన్న పొలాస నరేందర్.. అర్హులైన ఏ ఒక్కరి పేరు కూడా జాబితా నుండి తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. "సర్" ప్రక్రియ పూర్తి పారదర్శకత కోసం ప్రభుత్వ పరంగా బూత్ లెవెల్ అధికారులతో పాటు, అన్ని రాజకీయ పార్టీల తరఫున బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని ఎన్నికల సంఘం కోరిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు జరగకుండా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘాల నేతలు, సభ్యులు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. మన ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు ఓటు హక్కు ద్వారానే ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుంటున్నారని, నేటి యువతరానికి ఓటు విలువను తెలియజేస్తూ, అర్హత గల ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు లభించేలా బీసీ సంఘాలు శ్రమించాలని నరేందర్ పిలుపునిచ్చారు.



## చందుర్తిలో ఘనంగా వన మహోత్సవం మొక్కలు నాటిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**


రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని పచ్చదనాన్ని పెంపొందించి, ప్రకృతి సమతుల్యతను కాపాడాలనే ఉన్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమం చందుర్తి మండలంలో ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా చందుర్తి మండలం సనుగుల గ్రామంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వయంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని, పచ్చని వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాల్లో, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రవి శాఖ అధికారులు జలీల్ సిబ్బంది తదితరులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.




## కామారెడ్డి జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారి ను మర్యాదపూర్వకంగా కలిసిన కామారెడ్డి జిల్లా టిపిటిఎఫ్ శ్రేణులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాకు నూతనంగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారిని జిల్లా మరియు మండల బాధ్యులందరూ వారిని మర్యాదగాపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపి వారిని సన్మానించడం జరిగింది. అదేవిధంగా విద్యాశాఖలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ అదేవిధంగా జిల్లాలో కొనసాగుతున్న అక్రమ డిప్టేషన్లపై చర్య తీసుకోవాల్సిందిగా వారిని కోరడం జరిగింది. అలానే అన్ని సంఘాలతో కలిపి కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయాలని డీఈవో ని కోరడం జరిగింది, వారు స్పందించి అక్రమ డిప్రెషన్లకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని మరియు వాటిని తక్షణమే పరిష్కరిస్తానని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చింతల లింగం, ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షురాలు నళిని దేవి, టి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు నరేందర్, గోపు శ్రీనివాస్, సోలేటి నారాయణ, విజయ శ్రీ, రాజశేఖర్, సునీల్ కుమార్, ఫెడరేషన్ సీనియర్ బాధ్యులు ప్రకాష్,లింగంపేట బాధ్యులు హరీష్,కామారెడ్డి మండల అధ్యక్షులు గ్యార బాబయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, సదాశివ నగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ లు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని కోనయ్యపల్లి గ్రామ నివాసి అయిన హార్ట్, రచయిత కళాకారుడు రాజేశం గౌడ్ రేణుక కనిష్ట పుత్రిక వివాహము గురువారం నాడు ఘనంగా జరిగింది వివాహ కార్యక్రమము వేములవాడ పట్టణంలోని రిషిక్ గార్డెన్స్ లో పెళ్లికూతురు నిహారిక పెళ్లి కుమారుడు శ్రీధర్ వివాహ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలంగాణ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి ఉద్యమకారుల రాష్ట్ర నాయకులు బొజ్జ కనకయ్య ఉత్తర తెలంగాణ కళాకారుల కోఆర్డినేటర్ బొడ్డు రాములు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం అధ్యక్షులు వారాల దేవయ్య రాజన్న సిరిసిల్ల జిల్లా సాంస్కృతిక కళా సంస్థల అధ్యక్షులు సావన పెళ్లి శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారుల విభాగం ఉపాధ్యక్షులు కనపర్తి హన్మాండ్లు జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ కోశాధికారి చిలుముల రమేష్ మామిళ్ల సత్తయ్య సావన పల్లి లచ్చయ్య వేముల దుర్గయ్య వేదిరే రవి బాలు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పెళ్లికూతురు బంధువులు పెళ్లి కుమారుని బంధువులు స్నేహితులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు రియంబర్స్‌మెంట్ కోసం ఆందోళన

## బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకులను ముందస్తు అరెస్ట్

**సూర్యాపేట,జూన్18 నీలగిరి వార్త**

ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని, పాఠశాలల్లో కనీస వసతులు కల్పించలాని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ విద్యార్థి సంఘం పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా వేకువజాము నుంచే బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు. బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ క్లలెట్లపల్లి శోభన్ బాబుతో పాటు విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసి సూర్యాపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? పోలీసులు దుర్మార్గంగా వ్యవహరిస్తూ విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్ట్ లు చేస్తున్నారని శోభన్ బాబు మండిపడ్డారు. ప్రశ్నించినా, నిలదీసినా కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. కేసులకు, అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసే వరకు నిరంతరం ప్రజల తరఫున ప్రశ్నిస్తామన్నారు.

## గోపాల్ రావుపేట లో సామూహిక అక్షరాభ్యాసం:

### విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ:

**రామడుగు నీలగిరి వార్త**

రామడుగు మండలం గోపాలరావుపేట లోని ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతిలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ద్యార్థులకు ప్రభుత్వం చే అందజేసిన పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ లను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ ఎడవల్లి వనజ నరేంద విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అతిథులు ఆకాంక్షింలకు హాజరై విద్యభ్యాసంలో ప్రతిభ కనబరచాలని వారు సూచించారు. గురువారం రామడుగు మండలంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతిలో నమోదైన విద్యార్థిని విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోహిజ్ మండల విద్యాధికారి రంగనాథ శర్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.